మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక


RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : నంద కిషోర్   సంపుటి : 08   సంచిక : 26   బుధవారం   25 - 06 - 2025   పేజీలు: 8   వెల: 4

## అనాధ పిల్లలకు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆధార్



3లో..




## తెలంగాణ నేతలు బనకచర్లపై

# రాజకీయం చేస్తున్నారు

- ☐ మున్సిపల్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం
- ☐ పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరు మాట్లాడుతున్నారు
- ☐ కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని వెళ్లాలి
- ☐ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ మంగళవారం ఏపీ సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు మంత్రి మండలితో చర్చించారు. పలు అంశాలపై చర్చించిన తర్వాత మంత్రివర్గం ఆమోదం తెలపింది. మున్సిపల్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని రెండో విడత భూసేకరణకు ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్ర4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఓకే చెప్పింది. పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం తెలంగాణ కేబినెట్‌లో బనకచర్లపై వాళ్లు డిస్కస్ చేశారని అన్నారు. మనం కూడా మన వాదన వినిపించాలని సూచించారు. వాళ్లు అనుమతి లేని ప్రాజెక్టులను కూడా కడుతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. ఇంకా చాలా ప్రాజెక్టులు కడుతున్నారని గుర్తుచేశారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లు కదా ఏపీ వాడుకొనేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ



నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని అన్నారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమ య్యే రీతిలో 2లో..



## శత్రువును మోకాళ్లపై

# కూర్చోబెట్టాం

మన గళం, న్యూఢిల్లీ : 'ఆపరేషన్ సిందూర్' పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదంపై భారత్ కఠినమైన విధానాన్ని ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి స్పష్టం చేసిందన్నారు. ఉగ్రవాదంపై భారత్ 2 లో..

## హీరో విజయ్‌కి డిప్యూటీ సీఎం

# పదవి ఆఫర్



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: డీఎంకే ప్రభుత్వాన్ని తొలగించడమే లక్ష్యంగా పెట్టుకున్న అన్నాడీఎంకే.. విజయ్ విషయంలో ఒక మెట్టు దిగిందా?.. 'కలిసివుంటేనే కలదు సుఖం' అన్న నానుడి చందాన ప్రతిపక్ష ఓట్లు చీలకుండా ఉండేందుకు టీవీకేతో పొత్తుకు 2 లో..



## తక్షణమే స్పందించిన

# మంత్రి లోకేశ్

## – పెద్దపెంకి స్కూల్ విద్యార్థులను నిరసనకు తీసుకెళ్లిన ఘటనపై మంత్రి స్పందన

మన గళం, అమరావతి : సామాజిక మాధ్యమాల ద్వారా అందిన ఒక ఫిర్యాదుపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే స్పందించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పాఠశాల విద్యార్థులను రాజకీయ నిరసనకు తరలించడం, ఆపై జరిగిన ప్రమాదంలో విద్యార్థులు గాయపడటం వంటి తీవ్రమైన



# జగన్‌పై షర్మిల ఫైర్

- నెల్లూరు జిల్లాలో పర్యటించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- జగన్ పర్యటనలో సింగయ్య మృతి ఘటనపై తీవ్ర ఆవేదన
- జగన్‌కు నిబంధనలు వర్తించవా అంటూ ప్రశ్నల వర్షం

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం నాడు నెల్లూరు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె తన సోదరుడు, వైసీపీ అధ్యక్షుడు జగన్ లక్ష్యంగా తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రతి విషయంలోనూ జగన్ ప్రజలను



వంచించారని, అధికారం చేతిలో ఉన్నప్పుడు ప్రజల వద్దకు వెళ్లని ఆయన, ఇప్పుడు ఓటమి తర్వాత జన సమీకరణ పేరుతో బల ప్రదర్శనలకు దిగుతున్నారని ఆమె మండిపడ్డారు. మాజీ సీఎం జగన్ పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన విషాద ఘటనపై షర్మిల స్పందించారు. జగన్ కారు సైడ్ బోర్డుపై నిలబడి ప్రయాణించడం మొదటి తప్పని, ఆయన షేక్ హ్యాండ్ ఇస్తున్న సమయంలోనే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ

## పహల్గామ్‌లో మళ్లీ పర్యాటకుల

# సందడి



## – పహల్గామ్ పరిసరాలను చూసి సంతోషం వ్యక్తం చేసిన సీఎం ఒమర్ అబ్దుల్లా

మన గళం డెస్క్ : జమ్మూకాశ్మీర్ లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పహల్గామ్ కు పర్యాటకుల తాకిడి పెరిగింది. ఉగ్రదాడి తర్వాత పహల్గామ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీ టూరిస్ట్‌లతో కళకళలాడుతోంది. రోడ్ల మీద పర్యాటకుల వాహనాలు బారులుతీరాయి. 2లో..



## జగన్‌పై మరో కేసు

# నమోదు

మన గళం, అమరావతి : ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ పై మరో పోలీసు కేసు నమోదైంది. ఈ ఏడాది ఫిబ్రవరి 19న గుంటూరు మిర్చి యార్డులో ఆయన జరిపిన పర్యటనకు సంబంధించి ఈ కేసు దాఖలైంది. అప్పట్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలులో ఉండగా, నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై 2 లో..

## పిల్లలతో కలిసి

# బావిలో దూకిన తల్లి



మన గళం, విశాఖపట్నం : భార్యాభర్తల మధ్య జరిగిన వివాదంలో భార్య తీవ్ర మనస్తాపానికి గురైంది. దీంతో తన ఇద్దరి పిల్లలతో సహా ఆమె బావిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. విశాఖపట్నం జిల్లా పెందుర్తిలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో తల్లి, కుమారుడు మరణించారు. బావిలో మెట్లు పట్టుకుని కుమార్తె ఉంది. దీంతో స్థానికులు వెంటనే బాలికను రక్షించారు. ఈ ఘటనపై సమాచారం 2లో..



## ఆ విమానం బ్లాక్ బాక్స్‌ను

# విదేశాలకు పంపలేదు

మన గళం, అమరావతి : అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన బ్లాక్ బాక్స్‌ను విశ్లేషణ కోసం విదేశాలకు పంపారంటూ వస్తున్న వార్తలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఖండించారు. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉందని, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దానిని పరిశీలిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఫిక్కీ పౌర 2లో..



## ఢిల్లీకి చేరుకున్న 380 మంది

# భారతీయులు

మన గళం, న్యూఢిల్లీ : మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' ద్వారా మంగళవారం మరో 380 మంది భారతీయులు సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు. వీరిలో 219 మంది ఇరాన్ నుంచి రాగా, 161 మంది ఇజ్రాయెల్ నుంచి వచ్చినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) అధికారికంగా ప్రకటించింది. తాజా రాకతో ఇరాన్‌లో 2 లో..

## శత్రువున మోకాళ్లపై కూర్చోబెట్టాం

మొదటి పేజీ తరువాయి దృఢవైఖరిని ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని వ్యాఖ్యానించారు. భారత్‌పై ఉగ్రదాడులను సహించేది లేదన్నారు. ముష్కరులు ఎక్కడ నక్కినా అంతం చేస్తామని మోదీ తీవ్రంగా హెచ్చరించారు. జాతి ప్రయోజనాల దృష్ట్యా తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ.. 'భారత్‌పై ఉగ్రదాడులను సహించేది లేదు. మన దేశంపై దాడులకు పాల్పడిన ముష్కరులు ఎక్కడ నక్కినా విడిచిపెట్టం. పాకిస్థాన్‌తో జరిగిన ఘర్షణలో భారతదేశంలో తయారైన ఆయుధాలు తమ ప్రభావాన్ని చూపించాయి. రక్షణ రంగంలో ఆత్మనిర్భరత సాధించాం. సైనిక అవసరాల కోసం విదేశాలపై మనం ఇప్పుడు తక్కువగా ఆధారపడుతున్నాం. ఆపరేషన్ సిందూర్‌లో దీని ప్రభావం కనిపించింది. దేశీయంగా తయారైన ఆయుధాలతో 22 నిమిషాల్లోనే పాకిస్థాన్‌ను మన సైన్యం మోకాళ్లపై కూర్చోబెట్టింది. భారతీయుల రక్తాన్ని పారించిన ఉగ్రవాదుల స్థావరాలు ఎక్కడా సురక్షితం కాదని నిరూపించాం' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

## హీరో విజయ్‌కి డిప్యూటీ సీఎం పదవి ఆఫర్

మొదటి పేజీ తరువాయి అన్ని ప్రయత్నాలు మొదలుపెట్టిందా?.. ఇందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తే విజయ్ కు ఉపముఖ్యమంత్రి పదవి ఆఫర్ చేసిందా?.. అవుననే అంటున్నాయి రాజకీయ వర్గాలు. ప్రస్తుతం శాసనసభ ఎన్నికలకు పది నెలలే సమయం ఉండటంతో ప్రధాన పార్టీలు బలమైన కూటములను ఏర్పాటు చేసుకునే సన్నాహాల్లో తలమునకలైవున్నాయి. డీఎంకే కూటమిలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, డీపీఐ, ఎండీఎంకే ముస్లింలీగ్, కొంగు మక్కల్ దేశీయ కట్చి, మనిదనేయమక్కల్ కట్చి ఫార్వర్డ్ బ్లాక్, తమిళగ వాళ్వురిమై కట్చి, మక్కల్ విడుదలై కట్చి, ఆది తమిళర్‌పేరవై, ఎంఎన్ఎం పార్టీలున్నాయి. ఆ కూటమిలో చేరేందుకు పీఎంకేలోని ఓ వర్గం ప్రయత్నాలు చేస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం బీజేపీతో పొత్తు ఖరారు చేసుకున్న అన్నాడీఎంకే రాష్ట్రంలో ఎన్డీయేకు నాయకత్వం వహించబోతోంది. ఈ నేపథ్యంలో విజయ్ నేతృత్వంలోని టీవీకేను తమ కూటమిలోకి చేర్చుకునేందుకు అన్నాడీఎంకే అధినేత ఈపీఎస్ తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. అన్నాడీఎంకేకు, విజయ్‌కు గణనీయంగా ఓటు బ్యాంకు సమకూరే అవకాశముందని పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. అయితే రెండు పార్టీలు విడివిడిగా పోటీ చేస్తే మాత్రం ప్రతిపక్ష ఓట్లు చీలిపోయే అవకాశముందని సూచిస్తున్నాయి. దీంతో ఆ ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు టీవీకేను తమ కూటమిలో చేర్చుకోవడమే మంచిదని అన్నాడీఎంకే, బీజేపీ భావిస్తున్నాయి. నిజానికి ఆదిలోనే అన్నాడీఎంకే-టీవీకే కలిసి సాగినట్లుగా కనిపించింది. ఆ తరువాత విజయ్ పార్టీ నుంచి వచ్చిన గొంతెమ్మ కోర్కెలతో బేజారెత్తిపోయిన అన్నాడీఎంకే దూరంగా జరిగింది. కానీ మళ్లీ అధికారం చేపట్టాలంటే ఆయనతో రాజీ చేసుకోవడమే మంచిదన్న కోణంలో ఈపీఎస్ భావిస్తున్నట్లు తెలిసింది. బీజేపీ నేతలు కూడా ఇదే ఆలోచనతో ఉండడంతో విజయ్‌ను తమ దరి చేర్చుకునే సన్నాహాలు ముమ్మరమైనట్లు సమాచారం.

## పహల్గామ్‌లో మళ్లీ పర్యాటకుల సందడి




మొదటి పేజీ తరువాయి టూరిస్టులతో రద్దీగా ఉన్న పహల్గామ్ పరిసరాలను చూసి సీఎం ఒమర్ అబ్దుల్లా సంతోషం వ్యక్తం చేశారు. ఈ నెలలోనే ఆయన రెండోసారి పహల్గామ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా పర్యాటకులతో రద్దీగా ఉన్న అక్కడి ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు సీఎం ఒమర్ అబ్దుల్లా. కాగా, ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మిని స్విట్జర్లాండ్‌గా గుర్తింపు పొందిన పహల్గాంలో ఏప్రిల్ 22న ఉగ్రవాదులు నరమేధం సృష్టించారు. జమ్మూకాశ్మీర్ అందాలను ఆస్వాదించేందుకు వచ్చిన పర్యాటకులపై దాడి చేసి 26 మందిని బలిగొన్నారు. ఈ సంఘటన కశ్మీర్‌తో పాటు యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఈ దారుణ ఘటనతో కొన్ని రోజులపాటు అక్కడ కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. గత కొన్ని రోజులుగా స్తబ్దుగా ఉన్న ఆ ప్రాంతంలో ఆంక్షలు ఎత్తివేయడంతో మళ్లీ దేశీయులతో పాటు విదేశీ పర్యాటకులు సందడి చేస్తున్నారు. అక్కడ అందమైన ప్రదేశాల్లో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. ఫ్యామిలీతో కలిసి వ్యాలీని చుట్టేస్తున్నారు. ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ తెగ ఎంజాయ్ చేస్తున్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు అక్కడి హొటళ్లు కూడా ప్రత్యేక డిస్కౌంట్లను అందజేస్తున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## జగన్‌పై మరో కేసు నమోదు

నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే... ఫిబ్రవరి 19న మిర్చి రైతులను పరామర్శించేందుకు జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. అయితే, ఆ సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, వైసీపీ నేతలు ఎలాంటి ఈ ఘటన నేపథ్యంలో జగన్‌తో పాటు మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, కావటి మనోహర్‌నాయుడు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. వీరందరికీ ఇప్పటికే సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేశారు. పోలీసులు పిలిచినప్పుడు ముందస్తు అనుమతి తీసుకోకుండా యార్డుకు వచ్చి హడావుడి చేశారని ఆరోపణలున్నాయి. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ ప్రాంగణమైన మిర్చి యార్డులో జగన్ రాజకీయ ప్రసంగాలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో జగన్‌తో పాటు మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, కావటి మనోహర్‌నాయుడు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఢిల్లీకి చేరుకున్న 380 మంది భారతీయులు

మొదటి పేజీ తరువాయి నెలకొన్న సంక్షోభ పరిస్థితుల మధ్య చిక్కుకున్న మొత్తం 2,295 మంది భారత పౌరులను ఇప్పటివరకు విజయవంతంగా వెనక్కి తీసుకువచ్చినట్లయింది. ఇరాన్‌లోని మషద్ నుంచి బయలుదేరిన ప్రత్యేక విమానం 219 మంది భారతీయులతో న్యూఢిల్లీలో ల్యాండ్ అయింది. ఈ విషయాన్ని విదేశాంగ శాఖ 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా తెలియజేసింది. ఆపరేషన్ సింధులో భాగంగా ఇరాన్ నుంచి 219 మంది భారతీయ పౌరులను తరలించిన ప్రత్యేక విమానం ఈరోజు ఉదయం 03:30 గంటలకు మషద్ నుంచి న్యూఢిల్లీకి చేరుకుంది. దీంతో ఇప్పటివరకు ఇరాన్ నుంచి 2,295 మంది భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చాం" అని పేర్కొంది. ఇజ్రాయెల్ నుంచి భారతీయులను తరలించే ప్రక్రియ నిన్న జోర్డాన్ మీదుగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా మొదటి విమానంలో 161 మంది భారత పౌరులు మంగళవారం ఉదయం 8:20 గంటలకు అమ్మన్ నుంచి న్యూఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ బృందానికి కేంద్ర విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి పబిత్ర మార్గరీటా స్వయంగా విమానాశ్రయంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పబిత్ర మార్గరీటా మాట్లాడుతూ... "ఇజ్రాయెల్ నుంచి తరలించిన 161 మంది భారతీయుల మొదటి బృందానికి స్వాగతం పలకడం చాలా సంతోషంగా ఉంది. వీరంతా కొద్దిసేపటి క్రితమే న్యూఢిల్లీ విమానాశ్రయానికి సురక్షితంగా చేరుకున్నారు. మేము అక్కడి పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాము. ఇరాన్ మరియు ఇజ్రాయెల్‌లోని మన పౌరులకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నాము. ఆపరేషన్ సింధు కింద పౌరులందరూ సురక్షితంగా స్వదేశానికి చేరుకుంటున్నారు" అని తెలిపారు మరో ప్రయాణికుడు మాట్లాడుతూ... "విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అద్భుతంగా పనిచేసింది. తరలింపు ప్రక్రియ చాలా సజావుగా సాగింది. మా ప్రయాణాన్ని ఇంత సౌకర్యవంతంగా చేసినందుకు మంత్రిత్వ శాఖకు నా కృతజ్ఞతలు" అని తెలిపారు.




## తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి చెప్పాలని ఆదేశించారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేంద్రం ఏం చెబుతుందో దానిని బట్టి మనం నిర్ణయం తీసుకుందామని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌లు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తానేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. సీఆర్డీఏ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వం భూములు 2019కు ముందు ఆరేళ్లు అనుభవ దారు ఎవరు ఉంటారో వారికే నష్ట పరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ఏడాది పాలనపై సమావేశాలు ఏర్పాటు చేయాలని.. ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని సూచించారు. ఈ నెలాఖరులోపు ఈ సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. జూలై 1 నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని సూచించారు సీఎం చంద్రబాబు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని వెళ్లాలని కోరారు. రెవెన్యూ సమస్యలు అన్ని ఏడాదిలోపు సమస్యలు అన్ని పరిష్కరించాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఎక్కువగా రెవెన్యూపై సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అన్న క్యాంటీన్ ప్రతి నియోజకవర్గం కేంద్రంలో ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అన్న క్యాంటీన్లు మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకవడానికి ఒక కమిటీని వేయాలని చంద్రబాబు సూచించారు. టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్ 1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సీఎంచంద్రబాబు తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే ప్రవేశించి కొంటున్నామని స్పష్ట చేశారు.

# జగన్‌పై షర్మిల ఫైర్

దుర్ఘటనకు సంబంధించిన వీడియోను ఫేక్ అని ప్రచారం చేయడం అత్యంత దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు. జగన్ తీరును తూర్పారబడుతూ షర్మిల, "జగన్‌కు ఏ నిబంధనలు, ఆంక్షలు వర్తించవా? మూడు వాహనాలకు అనుమతి ఉంటే, ఏకంగా ముప్పై వాహనాలతో వెళుతున్నారు. కార్ల కింద అమాయకులను నలిపేస్తూ, మానవత్వం గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసం?" అని తీవ్రంగా ప్రశ్నించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై సమాధానం చెప్పే ధైర్యం కూడా జగన్‌కు లేదని ఆమె దుయ్యబట్టారు. "రుషికొండలను ఎందుకు బోడిగా మార్చారు? మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి, మద్యం కుంభకోణానికి ఎందుకు పాల్పడ్డారు?" అంటూ జగన్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి నిలబెట్టాల్సిన అవసరం ఉందని భావించే అధిష్ఠానం తనను ఇక్కడికి పంపిందని షర్మిల తెలిపారు. తనకు, జగన్‌కు మధ్య ఉన్న వ్యక్తిగత విభేదాలు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలతో పోలిస్తే చాలా చిన్నవని ఆమె అన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే తమ మధ్య విభేదాలు తలెత్తాయని ఆమె వెల్లడించారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడగలిగే సత్తా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని షర్మిల ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# తక్షణమే స్పందించిన మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి అంశాలపై ఆయన సీరియస్ అయ్యారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే.. పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం నియోజకవర్గం బలిజిపేట మండలం పెద్దపెంకి గ్రామంలోని ఎంపీపీ స్కూల్‌కు చెందిన విద్యార్థులను ఓ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమానికి తీసుకెళ్లారని శ్యామ్ అనే వ్యక్తి మంగళవారం ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాల యూనిఫాంలో ఉన్న విద్యార్థులను ఈ రాజకీయ నిరసనకు తీసుకెళ్లేందుకు ఎంఈఓ, హెచ్ఎం అనుమతించడం దిగ్భ్రాంతికరమని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. నిరసన అనంతరం తిరిగి వస్తుండగా జరిగిన ఒక దుర్ఘటనలో ఏడుగురు విద్యార్థులు గాయపడి ఆసుపత్రిలో చేరారని, వీరిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని శ్యామ్ తెలిపారు. ఎంఈఓ, హెచ్ఎంల బాధ్యతారహిత ప్రవర్తన వల్లే ఈ ఘటన జరిగిందని, విద్యార్థుల భద్రతను పణంగా పెట్టి, పాఠశాల సమయంలో రాజకీయ నిరసనకు అనుమతించడం చట్ట విరుద్ధమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులైన ఎంఈఓ, హెచ్ఎంలపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. విద్యార్థుల భద్రతతో రాజీపడే ఇటువంటి నిర్లక్ష్యాన్ని సహించరాదని, త్వరగా చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నట్లు శ్యామ్ తన ట్వీట్‌లో విజ్ఞప్తి చేశారు.

## పిల్లలతో కలిసి బావిలో దూకిన తల్లి

మొదటి పేజీ తరువాయి అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బావిలో నుంచి మృతదేహాలను వెలికి తీశారు. అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. అయితే గత కొంత కాలంగా భార్యాభర్తల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని తమ దర్యాప్తులో తెలినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కారణంగానే ఆమె విసిగిపోయి.. ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టిందని పోలీసులు వివరించారు. ప్రభుత్వం ఇటీవల తల్లికి వందనం పేరిట నగదును ఖాతాలో వేసింది. ఈ ఖాతాలోని నగదును తన ఖాతాలోకి మళ్లించాలంటూ భార్యపై భర్త తీవ్ర ఒత్తిడి చేశాడు. అందుకు ఆమె అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇరువురి మధ్య ఇప్పటికే పలుమార్లు ఘర్షణ చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. గత అర్ధరాత్రి 3.00 గంటల సమయంలో సైతం వీరిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో తన పిల్లలతో కలిసి ఆమె బావిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. అయితే ఈ ఘటనలో తల్లి, కుమారుడు మరణించడంతో స్థానికంగా విషాదం నెలకొంది.

## బ్లాక్ బాక్స్ ను విదేశాలకు పంపలేదు

విమానయాన మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన 'హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్ సమ్మిట్ 2025' (హెలికాప్టర్లు, చిన్న విమానాల సదస్సు 2025) సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపారనేవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఏఏఐబీ విచారిస్తోంది," అని ఆయన స్పష్టం చేశారు. జూన్ 12న లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం, అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సమీపంలోని ఒక హాస్టల్ కాంప్లెక్స్‌పై కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘోర దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మంది ప్రాణాలు కోల్పోగా, ఒక ప్రయాణికుడు మాత్రమే అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద స్థలం నుంచి జూన్ 13న బ్లాక్ బాక్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బ్లాక్ బాక్స్ నుంచి సమాచారాన్ని వెలికితీయడానికి ఎంత సమయం పడుతుందని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఇది సాంకేతిక అంశమని, ఏఏఐబీ సరైన పద్ధతులను అనుసరించి విచారణ జరుపుతోందని తెలిపారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## ఎంపీగా బస్తిపాటి నాగరాజు ఏడాదైన సందర్భంగా వేడుకలు



మనగళం, కర్నూలు :ఎంపీగా బస్తిపాటి నాగరాజు ప్రమాణ స్వీకారం చేసి ఏడాదైన సందర్భంగా జిల్లాలో ని పలు చోట్ల టిడిపి నాయకులు, అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్ లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ నాగరాజు కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల వారు ఆధరించడంతోనే తాను ఎంపీగా గెలుపొందానని, తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఎప్పటికి రుణ పడి ఉంటానన్నారు. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, విద్యాసంస్థల అధినేత చంద్రశేఖర్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పీఠం కోసం ఎంపీ ముమ్మర ప్రయత్నాలు



మనగళం, కర్నూలు : వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని తాను ప్రతిపాధించిన వారికే ఇప్పించుకోవడానికి ఎంపీ బస్తిపాటి నాగరాజు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. కర్నూలు నగరంలోని 40 వ మున్సిపల్ వార్డు టిడిపి ఇంచార్జి కురువ చంద్రశేఖర్ సతీమణి సుజాత పేరును ఆయన ప్రభుత్వానికి సిఫార్సు చేసిన విషయం తెలిసిందే, అయితే చైర్మన్ పదవి రేసులో పలువురు పోటీ పడుతున్న తరుణంలో మార్కెట్ చైర్మన్ పదవిని ఎలాగైనా సుజాతకు వచ్చేలా ఎంపీ నాగరాజు ప్రయత్నలు సాగిస్తున్నారు. ఈ క్రమంలోనే సుజాత భర్త చంద్రశేఖర్ తో కలిసి ఎంపీ విజయవాడలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ పదవిని సుజాతకు కేటాయించాలని మంత్రిని ఎంపీ నాగరాజు కోరారు.

# అనాధ పిల్లలకు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆధార్



మనగళం, కర్నూలు :జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి గారైన బి. లీలా వెంకట శేషాద్రి మంగళవారం నాడు కర్నూలు జిల్లా న్యాయ సేవాసదన్ నందు గవర్నమెంట్ లైన్ డిపార్ట్మెంట్ల లతో ఏర్పాటు చేసిన సాథి కమిటీ తో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న దిక్కులేని, అనాధ పిల్లలను గుర్తించడంపై సమీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సాథి కమిటీ ఉమ్మడి జిల్లా ల వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించి 125 మంది ఆధార్ కార్డ్స్ లేని పిల్లలను గుర్తించడం జరిగిందని జడ్జి తెలిపారు. వీరందరికి ఈ నెల 26 తరువాత నుంచి ప్రత్యేక ఆధార్ సెంటర్ లని ఏర్పాటు చేసి లైన్ డిపార్ట్మెంట్ ల సహకారం తో ఆధార్ కార్డ్స్ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కమిటీ దిక్కులేని పిల్లలను గుర్తించి వారికి ఆధార్ కార్డులను ఇప్పించడంతో పాటు వివిధ గవర్నమెంట్ పథకాలతో వారిని అనుసంధానం చేసి వారికి విద్య మరియు గవర్నమెంట్ పథకాలన్నీ వర్తింప చేసేలా కృషి చేస్తాయని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్క అనాధ, దిక్కులేని పిల్లలకు ఆధార్ కార్డులు కలిగి ఉండేలా ఈ డిపార్ట్మెంట్లన్నీ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఎవరికైనా అనాధ పిల్లలు కనిపించిన 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ కర్నూలు మరియు నంద్యాల పిడి నిర్మల, లీలావతి, నంద్యాల అడిషనల్ డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శారద బాయి, కర్నూలు తహసీల్దార్ ఇంద్రాణి, ప్యానల్ లాయర్ వెంకటేశ్వర్లు మరియు ప్యారా లీగల్ వాలెంటీర్స్ రాయపాటి శ్రీనివాసులు,సుధారాణి, హేమంత్ మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వక్ఫ్ నల్ల చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి




**- 30వ తేదీ జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి**

మనగళం, కర్నూలు :నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొని వచ్చిన వక్ఫ్ నల్లా చట్టాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఎస్ టి బి సి కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, దాన్ని జయప్రదం చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మౌలానా సయ్యద్ జాకీర్ అహ్మద్ రషది పిలుపునిచ్చారు. ఈ సభ ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు, సేవ్ వక్ఫ్- సేవ్ కాన్సిటెన్సీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని కన్వీనర్ సయ్యద్ జాకీర్ అహమద్ మౌలానా రషది తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మిత్రుల సమావేశం ఎస్ టి బి సి కళాశాల మైదానంలో ఏర్పాటు చేశారు విలేకరుల సమావేశంలో జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మౌలానా సయ్యద్ జాకీర్ అహ్మద్ రషాది కో కన్వీనర్లు ఎంఏ హమీద్ ,ఎస్ ఎం డి షరీఫ్ లు కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని ,ఇది మన మనుగడకే ప్రశ్నార్థకం అని రాబోవు కాలంలో మసీదులు, మదరసాలు ,కబరస్తాన్లు ఇవి ఏమి ఉండకుండా లాక్కోవాలని, దుర్మార్గమైన వైఖరి చాలా స్పష్టంగా కనబడతా ఉందని దీన్ని ముక్త కంఠంతో మనం వ్యతిరేకించాలని వారు కోరారు ఈ బహిరంగ సభకు అందరూ ఆహ్వానితులే, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, మహిళలు, హిందూ సోదరులు, రాజ్యాంగా పరిరక్షకులు, న్యాయ కోవిదులు, మేధావులు అన్ని రకాల వాళ్ళు కచ్చితంగా ఈ బహిరంగ సభలో తమరు పాల్గొని ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన బిల్లుకు వ్యతిరేకంగా ఏ ఆందోళన కార్యక్రమాలు ఇచ్చిన ప్రజలు ఇప్పటివరకు భారీ ఎత్తున కలిసి వచ్చి తమ యొక్క నిరసనను, మద్దతును తెలియజేస్తున్నందుకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా ఈనెల 30వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలకు ఎస్టి బీసీ కళాశాల మైదానానికి ప్రజానీకం అందరు కూడా చేరుకోవాలని ఈ సభను కూడా అదే ఉత్సాహంతో, కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి, ఈ నల్ల చట్టాన్నీ రద్దు చేసేదాకా పోరాటాలకు తమ సహకారం ,సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో అబ్దుల్ రహమాన్, ఖాదర్బాషా షోకత్ ఆలి, జహంగీర్, మొహమ్మద్ భాష ,మోసిన్ ఆఫీజ్ కుద్దుస్, హఫీజ్ అబ్దుల్లా, హఫీజ్ మునవర్ అబ్దుల్ రెహమాన్,ఆఫీస్ షానవాజ్, నూరళ్ళఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీకి సహకరించండి

**– జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**



మనగళం, నంద్యాల :జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పటిష్టం చేయడంలో రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు కీలకమని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలోని మృతులు, మార్పులు, చేర్పులను బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలకు సంబంధించి సమావేశంలో చర్చించారు. అనంతరం సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో అమలు చేసిన హోమ్ ఓటింగ్ శాతాన్ని ఇంకా పెద్ద ఎత్తున అమలు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే పోస్టల్ బ్యాలెట్ లో గెజిటెడ్ అధికారి సంతకం, జిల్లాలో గిరిజనలు, చెంచు జనాభా ఎక్కువగా ప్రాంతాల్లో వారికి ఓటింగ్ పై చైతన్యం కల్పించడం, మృతులు, డూప్లికేట్ ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్నిక విభాగ సూపరింటెండెంట్ జయ ప్రసాద్, ఇంచార్జి ఏఓ సుభాకర్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి కొట్టం శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా, టిడిపి పార్టీ ప్రతినిధి కె.శివరాం రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత స్పర్శదర్శన క్యూలైన్ల పరిశీలన



మనగళం శ్రీశైలం : సామాన్య భక్తుల సౌకర్యార్థం జూలై 1వ తేదీ నుంచి వారంలో నాలుగురోజులపాటు స్వామివారి ఉచిత స్పర్శదర్శనం కల్పించబడుతోంది. మంగళవారం నుంచి శుక్రవారం వరకు మధ్యాహ్నం గం. 1.45ల నుంచి గం. 3.45 వరకు ఈ ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతోంది. ఏరోజుకారోజు భక్తులు ఈ ఉచిత దర్శన టోకన్లు పొందవలసివుంటుంది. అవకాశాన్నిబట్టి రోజుకు 1000 నుంచి 1200 వరకు ఈ ఉచిత స్పర్శదర్శన టోకన్లు అందజేయబడుతాయి. కాగా ఈ రోజు (24.06.2025) కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో కలిసి ఉచిత దర్శన క్యూలైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు ఆయా ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఉచితదర్శనం క్యూలైన్ ద్వారానే ఉచిత స్పర్శదర్శనం భక్తులను కూడా అనుమతించాలన్నారు. ఉచిత స్పర్శదర్శనం భక్తులు వేచివుండేందుకు ప్రత్యేకంగా హోల్డింగ్ ఏరియా ఏర్పాటుకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు మురళీబాలకృష్ణను ఆదేశించారు. భక్తులకు ఉచిత దర్శనం టోకన్లను అందజేసేందుకు తగువిధంగా రెండు కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఐ.టి.విభాగాన్ని ఆదేశించారు. ఈ టోకన్లలో భక్తుడి పేరు, ఆధార్ నెంబరు మరియు ఫోన్ నెంబర్లను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. క్యూలైన్లలో ఎటువంటి తొక్కిసలాటలు జరగకుండా ఎప్పటికప్పుడు తగు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని భద్రతా విభాగాన్ని ఆదేశించారు. ఉచిత స్పర్శదర్శనం వేళల గురించి భక్తులకు స్పష్టంగా తెలిసేవిధంగా ఎప్పటికప్పుడు ఆలయ ప్రసార వ్యవస్థ ద్వారా (మైకు ద్వారా) తెలియజేస్తుండాలని క్యూకాంప్లెక్సు విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి జి.స్వాములును ఆదేశించారు. ఉచిత స్పర్శదర్శన టోకన్లను క్యూ. ఆర్. కోడ్ స్కానింగ్ ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే భక్తులను ఉచిత స్పర్శదర్శనానికి అనుమతించాలన్నారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు పి. మురళీబాలకృష్ణ, సహాయ కార్యనిర్వహణాధికారులు ఎం. హరిదాసు, బి. మల్లికార్జునరెడ్డి, జి. స్వాములు, పర్యవేక్షకులు టి.హిమబిందు, ఎం. రవికుమార్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## ప్యాలకుర్తి గ్రామంలో పత్తి రైతులతో పొలం పిలుస్తుంది కార్యక్రమం



మన గళం కోడుమూరు : కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం లోని ప్యాలకుర్తి గ్రామంలో కోడుమూరు వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో రైతుల ఉద్దేశించి కోడుమూరు వ్యవసాయ అధికారి మాట్లాడారు పాలకుర్తి గ్రామంలో పత్తి రైతులతో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి ప్రతి పంటను పరిశీలించి పంట ఎదుగుదల తక్కువగా ఉన్నందువల్ల నానో యూరియా 500 %ఎశ్రీ% ఎకరానికి మరియు నానో డిఏపి ఎకరానికి 500 %ఎశ్రీ% పైపాటిగా స్ప్రే చేసుకోవాల్సిందిగా రైతులకు తెలపడం అయినది ప్రతి పంటలో ఎక్కడైనా దోమకాని రసం పీల్చే పురుగు గాని ఉన్న యెడల వేప నూనెను పిచికారి చేసుకోవలసిందిగా తెలపడం అయినది పంట పొలంలో మరియు గట్లకు పిచ్చి మొక్కలు గడ్డి లేకుండా రైతులు జాగ్రత్తపడవలెను వారు ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే ప్రతి పంట చుట్టూ జొన్న పంటను రక్షక పంటగా వేసుకోవాలని తెలపడం అయినది ప్యాలకుర్తి.గ్రామంలో కంది పంటని పరిశీలించడం జరిగినది కంది పంటలో సద్దను మరియు చెవుల కాయ పంటను అంతర్పంటగా రైతులు సాగు చేయడం జరిగింది దీని ద్వారా రైతుకు అదనపు ఆదాయం వస్తూ భూమి సారవంతం పెరుగుతుందని రైతులకు వారు ఈ సందర్భంగా సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో రైతులు వెంకటేశ్వర రెడ్డి, మోదిన్ సాహెబ్ ,రామాంజనేయులు, కాసిం భాష, మరియు ఆర్ఎస్కే సిబ్బంది హనీఫ్ భాష, సుకన్య మరియు రఫీ తదితరులు పాల్గొన్నారు

## దోమలపెంట లో చిరుత సంచారం పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు





మనగలం : దోమలపెంట, అమరాబాద్ అభయారణ్యం సమీపంలోని దోమలపెంట, ఈగలపెంట, పాతాళగంగ గ్రామాల్లో చిరుతల సంచారంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇటీవల దోమలపెంటలోని కొండేటి సంతోషమ్మ ఇంటి ఆవరణలో కట్టేసిన ఆవుదూడపై చిరుత పులి దాడి చేసి గాయపరిచింది. మంగళవారం అర్ధరాత్రి రామాలయం వెనుక భాగంలో చిరుత సంచరిస్తుండగా, మాజీ ఉప సర్పంచ్ బూదాల ప్రసాద్ ఇంటి ముందున్న సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. అలాగే ఈ మూడు గ్రామాల్లో రాత్రి వేళ చిరుతలు సంచరిస్తున్నాయని స్థానికులు చెప్తున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి, చిరుతలు గ్రామాల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా విశ్వ పాత్రికేయులు దేవర్షి నారధా మహర్షి జయంతి.



మనగళం, నంద్యాల : విశ్వ పాత్రికేయులు దేవర్షి నారధా మహర్షి జయంతిని నంద్యాలలో ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం నంద్యాల టెక్కె భారతమాత మందిరం రోడ్డు లోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయం లో సాహితీ సుధా ఫౌండేషన్, విహెచ్ పిల ఆధ్వర్యంలో విశ్వ పాత్రికేయులు శ్రీ నారదా మహర్షి జయంతి ఉత్సవాలు జరిగాయి. సమాచార రంగంలో విశేష కృషి చేస్తూ, సమాజ చైతన్యానికి, అభివృద్ధికి పాటుపడుతున్న పాత్రికేయులను ఈ సందర్భంగా సన్మానించారు. నంద్యాల జిల్లా సంఘ్ చాలక్ చిలుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి శ్రీ రామకృష్ణా డిగ్రీ, పీజీ కళాశాలల అధినేత డాక్టర్. జి. రామకృష్ణారెడ్డి, శాంతినికేతన్ పాఠశాలల అధినేత సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కర్నూల్ విభాగ్ సహ సంపర్క్ ప్రముఖ్ పరుశురాముని రామకృష్ణ ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ విభాగ్ సహ కార్యవాహ రామాంజనేయులు, సరస్వతి శిశు మందిర్ అనంతపురం సంభాగ్ ప్రముఖ్ హిమనాథ్, విభాగ్ ప్రౌఢ ప్రముఖ్ రాంప్రసాద్, సక్షం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నేట్ల మహేశ్వర రెడ్డి, జిల్లా ప్రచార ప్రముఖ్ రవి , జిల్లా సహ ప్రచార ప్రముఖ్ శ్రీనివాసులు, నగర ప్రచార ప్రముఖ్ చింతలపల్లె వాసు, పాలూరి సుబ్బారావు, నరేంద్రతో పాటు ప్రముఖ పాత్రికేయ మిత్రులు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలం బాబు, గౌరవాధ్యక్షులు శశి శేఖర్ శర్మ, జిల్లా ప్రింట్ మీడియా అధ్యక్షులు మధు, గౌరవాధ్యక్షులు మారంరెడ్డి జనార్ధన్ రెడ్డితో పాటు సీనియర్ పాత్రికేయులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహర్షి నారదుల వారు 'కలహ భోజనుడు' అనే నిందను మోస్తూ కూడా ముల్లోకాలు పర్యటించి విశ్వ కళ్యాణం కోసం కృషి చేశారని తెలిపారు. అదేవిధంగా, పాత్రికేయులు కూడా సమాజంలో ఎన్నో ఒత్తిడుల మధ్య పనిచేస్తూ సమాజ హితం కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. నేటి సామాజిక పరిస్థితులలో విలువలతో కూడిన సామాజిక నిర్మాణం కోసం, చీకటి మాటున జరుగుతున్న అసాంఘిక, దేశ విద్రోహ కార్యకలాపాలను వెలుగులోనికి తెచ్చి సమాజాన్ని చైతన్యపరచడమే పాత్రికేయుల ప్రధాన బాధ్యత అని ఉద్ఘాటించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా 'పంచ పరివర్తన్' పేరుతో విలువల ఆధారిత, సానుకూల సమాజ నిర్మాణం కోసం పునరంకితం అవుతున్నదని వక్తలు తెలియజేశారు.

# ప్రవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టండి.



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండల బీజేపీ అధ్యక్షుడు మహేష్ నాయుడు మాట్లాడుతూ కోడుమూరు మండలం లో ప్రవేట్ పాఠశాలల దోపిడికి అంతు లేకుండా పోయిందని దీనిపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు పట్టణంలో కూటమి ప్రభుత్వం ప్రతి పేదవారికి విద్య అందించాలని సంకల్పం కూటమి ప్రభుత్వానికి ఉందని కానీ అందుకు భిన్నంగా ప్రవేట్ పాఠశాలల దోపిడికి పేదవారికి చదువు దూరం చేస్తున్నారని .ప్రవేట్ పాఠశాలలు ఐక్యంగా ఏర్పడి మండలం ఫీజుల పేరుతో పేదవారి రక్తం జలగల్ ల తగుతున్నారన్నారు. ప్రవేట్ పాఠశాలల దోపిడీ వలన కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని కావున వెంటనే ప్రవేట్ పాఠశాలల పై విద్య ఉన్నత అధికారులు చర్యలు తీసుకుని ఫీజులను అరికట్టాలని లేని పక్షంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్లి పేద విద్యార్థిల తల్లిదండ్రులకు న్యాయం చేస్తామని మహేష్ నాయుడు హెచ్చరించారు. బిజెపి సీనియర్ నాయకులు సురేంద్ర హనుమంతు నాయుడు పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ



మనగళం శ్రీశైలం : సామాన్య భక్తుల సౌకర్యార్థం జూలై 1వ తేదీ నుంచి వారంలో నాలుగురోజులపాటు స్వామివారి ఉచిత స్పర్శదర్శనం కల్పించబడుతోంది. మంగళవారం నుంచి శుక్రవారం వరకు మధ్యాహ్నం గం. 1.45ల నుంచి గం. 3.45 వరకు ఈ ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతోంది. ఏరోజుకారోజు భక్తులు ఈ ఉచిత దర్శన టోకన్లు పొందవలసివుంటుంది. అవకాశాన్నిబట్టి రోజుకు 1000 నుంచి 1200 వరకు ఈ ఉచిత స్పర్శదర్శన టోకన్లు అందజేయబడుతాయి. కాగా ఈ రోజు (24.06.2025) కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో కలిసి ఉచిత దర్శన క్యూలైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు ఆయా ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఉచితదర్శనం క్యూలైన్ ద్వారానే ఉచిత స్పర్శదర్శనం భక్తులను కూడా అనుమతించాలన్నారు. ఉచిత స్పర్శదర్శనం భక్తులు వేచివుండేందుకు ప్రత్యేకంగా హోల్డింగ్ ఏరియా ఏర్పాటుకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు మురళీబాలకృష్ణను ఆదేశించారు. భక్తులకు ఉచిత దర్శనం టోకన్లను అందజేసేందుకు తగువిధంగా రెండు కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఐ.టి.విభాగాన్ని ఆదేశించారు. ఈ టోకన్లలో భక్తుడి పేరు, ఆధార్ నెంబరు మరియు ఫోన్ నెంబర్లను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. క్యూలైన్లలో ఎటువంటి తొక్కిసలాటలు జరగకుండా ఎప్పటికప్పుడు తగు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని భద్రతా విభాగాన్ని ఆదేశించారు. ఉచిత స్పర్శదర్శనం వేళల గురించి భక్తులకు స్పష్టంగా తెలిసేవిధంగా ఎప్పటికప్పుడు ఆలయ ప్రసార వ్యవస్థ ద్వారా (మైకు ద్వారా) తెలియజేస్తుండాలని క్యూకాంప్లెక్సు విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి జి.స్వాములును ఆదేశించారు. ఉచిత స్పర్శదర్శన టోకన్లను క్యూ. ఆర్. కోడ్ స్కానింగ్ ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే భక్తులను ఉచిత స్పర్శదర్శనానికి అనుమతించాలన్నారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు పి. మురళీబాలకృష్ణ, సహాయ కార్యనిర్వహణాధికారులు ఎం. హరిదాసు, బి. మల్లికార్జునరెడ్డి, జి. స్వాములు, పర్యవేక్షకులు టి.హిమబిందు, ఎం. రవికుమార్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# విద్య పట్ల ఆసక్తి ఉన్న వారికి ఓపెన్ స్కూల్ చక్కని సువర్ణ అవకాశం

**– ఆలస్య రుసుముతో ఆగస్టు 1 నుండి 15 వరకు దరఖాస్తు చేయవచ్చు**

**– జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**



మనగళం, నంద్యాల :విద్య పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులు ఓపెన్ స్కూల్ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యావంతులు కావాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూర విద్యా విధానంలో 10 మరియు ఇంటర్మీడియట్ కోర్సులను విజయవంతంగా నిర్వహిస్తోందన్నారు. ఈ విద్యాపీఠం జారీ చేసే సర్టిఫికెట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందియుండి, ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాలు పొందుటకు అర్హత కలిగి ఉంటుందన్నారు. పది మరియు ఇంటర్మీడియట్ దూరవిద్య నిమిత్తం ఈనెల 12 నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నారని, జూలై 30 చివరి తేదీలోగా సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఆలస్య రుసుము రూ.200/–లతో ఆగస్టు 1 నుండి 15వ తేది వరకు కూడా ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించవచ్చునన్నారు. పదవ తరగతిలో నమోదు చేసుకోవడానికి ఎటువంటి విద్యార్హత అవసరం లేదని 14సం.లు పైబడి చదవడం, వ్రాయడం వస్తే సరిపోతుందన్నారు. ఇంటర్మీడియట్ కు మాత్రం పదవ తరగతి పాస్లేదా ఫెయిల్ అయిన వారు అర్హులన్నారు. ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలకు కలిపి ఒకే సారి పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు జిల్లాలోని వివిధ మండలాల్లో 25 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారు అన్ని పోటీ పరీక్షలు వ్రాయడానికి అర్హులని తెలిపారు. రెగ్యులర్ విధానంలో పాఠశాల, కళాశాలకు వెళ్లడానికి ఇబ్బంది పడేవారు సెలవు రోజుల్లో, ఆదివారాల తరగతులు నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యార్థుల సౌలభ్యం కోసం ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ మాధ్యమాల్లో పరీక్షలు వ్రాసే అవకాశం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలు, మైనార్టీ, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు రాయితీ పొందే అవకాశం ఉందన్నారు. చదువు మధ్యలో ఆపేసిన వారికి ఇదొక సువర్ణ అవకాశం అని ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. పోలీసు శాఖ, ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, తహశీల్దార్లు, విఆర్ఓలు, మెప్మా, డిఆర్డిఎ, ఐసిడిఎస్, డ్వామా, వైద్య శాఖలు క్రింద స్థాయి సిబ్బందితో పాటు విద్య పట్ల ఉత్సుకత ఉన్న వారికి అవగాహన కల్పించాలన్నారు. వయోజన విద్యా శాఖ వాలంటీర్ల ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రధాన కూడళ్ల వద్ద ఓపెన్ స్కూల్ కు సంబంధించి బ్యానర్స్, పోస్టర్లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు డిఆర్ఓ సూచించారు. అదే విధంగా అన్ని అసంఘటిత రంగ కార్మికులు మరియు వారి కుటుంబాలతో కలిసి నమోదును ప్రోత్సహించాలని కార్మిక శాఖ అధికారిని, పాఠశాలలో డ్రాపౌట్‌లను గుర్తించి, వారిని ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల వైపు ప్రోత్సహించేలా పాఠశాల యాజమాన్యం, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లతో అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష అధికారులు సమన్వయం చేసుకోవాలని డిఆర్వో పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఈఓ జనార్ధన్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత స్పర్శదర్శనం పునఃప్రారంభం



మనగళం శ్రీశైలం : భక్తుల సౌకర్యార్థం జూలై 1 నుంచి శ్రీస్వామివారి ఉచిత స్పర్శదర్శనం పున: ప్రారంభం గతంలో వలనే మంగళవారం నుంచి శుక్రవారం వరకు ఉచిత స్పర్శదర్శనం స్పర్శదర్శనానికి సంప్రదాయ వస్త్రధారణ తప్పని సరి ఉచిత స్పర్శదర్శనానికి టోకన్ల జారీ భక్తుల సౌకర్యార్థం జూలై 1వ తేదీ నుంచి శ్రీస్వామివార్ల ఉచిత స్పర్శదర్శనం పున:ప్రారంభించబడుతుంది. గతంలో వలనే వారంలో నాలుగురోజులపాటు అనగా మంగళ, బుధ, గురు,శుక్రవారాలలో ఈ ఉచిత స్పర్శదర్శనం కల్పించబడుతోంది. ఈ రోజులలో 2 గంటల పాటు అనగా మధ్యాహ్నం గం. 1.45 ల నుంచి 3.45ల వరకు ఈ ఉచిత స్పర్శదర్శనం కొనసాగుతుంది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ, శ్రీ మల్లికార్జునస్వామివారిని స్వయంగా స్పర్శించడం ద్వారా ఆధ్యాత్మిక అనుభూతిని పొందాలనే ప్రతీ భక్తుడి కోరికకు అనుగుణంగా ఈ ఉచిత స్పర్శదర్శన సౌకర్యం పునః ప్రారంభించడం జరుగుతోందన్నారు. సామాన్య భక్తులు ఎటువంటి రుసుమును చెల్లించకుండా ఉచితంగా శ్రీస్వామివారి స్పర్శదర్శనం చేసుకునేందుకు ఈ అవకాశం కల్పించడుతోందన్నారు. ఉచిత స్పర్శదర్శనంలో కూడా జవాబుదారీతనం మరియు పారదర్శకత కోసం కొత్తగా టోకన్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ఉచిత దర్శనం కోసం ఏరోజుకారోజు కౌంటర్ల ద్వారా టోకన్లను జారీ చేయబడుతాయన్నారు. ఈ కంప్యూటరైజుడు టోకన్లలో: భక్తుని పేరు, ఆధార్ నెంబరు మరియు ఫోన్ నెంబరును నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ టోకన్లను ఉచిత దర్శనం ప్రవేశద్వారం వద్ద గల స్కానింగ్ ద్వారా తనిఖీ చేసి భక్తులను ఉచిత స్పర్శదర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు. అవకాశాన్ని బట్టి రోజుకు 1000 నుంచి 1200 టోకన్లు జారీ చేయబడుతాయన్నారు. టోకన్లు పొందిన భక్తులు మాత్రమే ఉచిత స్పర్శదర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు. కావున ఉచిత స్పర్శదర్శనాన్ని పొందగోరే భక్తులు తప్పనిసరిగా ఈ ఉచిత టోకన్లను పొందవలసి వుంటుందన్నారు. ఈ ఉచిత స్పర్శదర్శన సమయంలో రూ.300/–లు మరియు రూ. 150/–లతో గల అలంకార దర్శన కౌంటర్లు మరియు క్యూలైన్లు నిలుపుదల చేయబడుతాయన్నారు. ఉచిత దర్శనం భక్తులను కేవలం ఉచిత దర్శన క్యూలైన్ ద్వారా మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి ఉచిత స్పర్శదర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులతో రావలసివుంటుందన్నారు. అదేవిధంగా పురుషులు తెల్ల పంచ మరియు మెడలో తెల్లకండువాను, మహిళలు చీర మరియు రవికను లేదా చున్నీతో కూడిన సల్వార్ కమీజ్లను ధరించవలసివుంటుందన్నారు. కాగా గతంలో వలనే భక్తులరద్దీ కారణంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాదిమహోత్సవాలు, దసరా మహోత్సవాలు, శ్రావణమాసం, కార్తికమాసం మరియు ప్రభుత్వ సెలవురోజులలో ఈ ఉచిత స్పర్శదర్శనానికి అవకాశం ఉండదు. సదరు సమాచారమును ఎప్పటికప్పుడు ముందస్తుగా తెలియజేయడం జరుగుతుంది. అదేవిధంగా గతంలో ఉన్నట్లుగానే ఎప్పుడైనా ఊహించని విధంగా అధికసంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసిన సందర్భంలో కూడా ఈ స్పర్శదర్శనం నిలుపుదల చేయబడుతుంది.

# గుమ్మకొండ గ్రామ ఆంజనేయ స్వామికి బుధవారం ప్రత్యేక పూజలు



మన గళం డోన్ శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే శ్రీరామ జయ రామ జయ జయ రామభక్తజనులకు విజ్ఞప్తి... దర్శించండి తరించండి... యక్షులు ప్రతినిత్యం స్వామి వారిని పూజిస్తూ ప్రత్యక్షంగా తపమాచరిస్తున్న మహోన్నతమైన, ఎంతో మహిమాన్వితమైన క్షేత్రం.. సంతాన వరదుడు, కోరికలు తీర్చుకొంగు బంగారం, సమస్త రోగ ప్రసమానార్థం, ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధి దాత, భూతప్రేతాధికముల నుండి విముక్తి కలిగించే అసాధ్యసాధక, అంజనీపుత్ర పవనసుత నామ, రామభక్త శివ స్వరూప, శ్రీశ్రీశ్రీ బంగారుకొండ పాత పాలెం అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు.. శ్రీ విశ్వ వాసు సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ రుతువు, జేష్ఠ మాసం, కృష్ణ పక్షం, బుధవారం,25-06-2025, జేష్ఠ అమావాస్య సందర్భంగా స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు.. డోన్ మండలం గుమ్మకొండ గ్రామం కొండలలో వెలసిన వ్యాసరాయ ప్రతిష్టామూర్తిశ్రీశ్రీశ్రీ బంగారుకొండ పాతపాలెం అభయాంజనేయ స్వామి వారికి జేష్ట అమావాస్య సందర్భంగా, 25-06-2025, బుధవారం, ప్రాతఃకాల పూజలు ఉదయం 5 గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకాలు, తమలపాకు తోరణాభిషేకాలు, సింధూర కుంకుమార్చనలు, నైవేద్య సమర్పణ, తీర్థ ప్రసాద వినియోగం జరుగును.. తదుపరి మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారికి మహా నైవేద్య సమర్పణ , మహా మంగళహారతి సమర్పణ కార్యక్రమాలు జరుగును. తదుపరి అన్నసంతర్పణ కార్యక్రమం కలదు.. కావున భక్తులందరూ స్వామి వారిని దర్శనం చేసుకుని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు కోరుచున్నారు.

# ఇన్నోవా వాహనానికి జరిమానా





మన గళం డోన్ మండల పరిధిలోని 44వ జాతీయ రహదారిపై అమకతాడు టోల్ ప్లాజా వద్ద ఈరోజు మంగళవారం సాధారణ తనిఖీలలో భాగంగా ఆర్టీవో క్రాంతికుమార్ వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలలో కేరళ రాష్ట్రానికి చెందిన ఇన్నోవా ప్రైవేట్ వాహనం %ఎశ్రీ57ాజ%1182 నెంబర్ గల వాహనం ను ఆపి తనిఖీ చేశారు. ఈ వాహనము నాగపూర్ నుండి కేరళకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు సంబంధించిన పని మీద కేరళ పోలీసులు వెళుతుంది కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన రోడ్ టాక్స్ కట్టనందువలన ఈ వాహనానికి 14 వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఆర్టిఓ తెలిపారు.

బుధవారం
25 - 06 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

నిబద్దత గల నేత వీపీ సింగ్


భారత దేశ రాజకీయాలలో తనదంటూ ప్రత్యేక ముద్ర వేసిన నేత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్. ప్రధానమంత్రి కావడానికి ముందు అవినీతిపై పోరాడటానికి అధికారాన్ని త్యాగం చేసిన ఆదర్శ నేత ఆయన. వీపీ సింగ్ అవినీతిని జాతీయ సమస్యగా మార్చారు. వివాదాస్పదమైన బోఫోర్స్ తుపాకీ ఒప్పందంపై రాజీవ్ గాంధీ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టారు. అవినీతికి వ్యతిరేకంగా తన పోరాటాన్ని వీధుల్లోకి తీసుకెళ్లడానికి కేబినెట్ నుండి రాజీనామా చేశారు. హెచ్‌డిడబ్ల్యూ జలాంతర్గామి ఒప్పందానికి సంబంధించిన విచారణపై అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీతో విభేదాల కారణంగా తాను రాజీనామా చేశానని 2005 లో శేఖర్ గుప్తాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. రక్షణ ఒప్పందాలలో అవినీతి 1989 లోక్‌సభ ఎన్నికలలో కేంద్ర సమస్యగా మారింది. అంతేగాక 1990 ఆగస్టులో, విపి సింగ్ పార్లమెంటులో చాలాకాలంగా మరచిపోయిన మండల్ కమిషన్ నివేదిక సిఫారసులను ప్రవేశపెట్టి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఓబిసి సమాజ రిజర్వేషన్లకు మార్గం సుగమం చేసిన ప్రధానిగా చరిత్రలో మిగిలి పోయారు. వీపీ సింగ్ వర్థంతి సందర్భంగా ఆయన జీవితంలో కొన్ని ముఖ్యాంశాలను గుర్తు చేసుకునే చిరు ప్రయత్నం. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ (జూన్ 25, 1931 – నవంబరు 27, 2008) భారతదేశ ఏడవ ప్రధాన మంత్రిగా 1989 నుండి 1990 వరకు పనిచేసారు. ఆ సమయంలోనే మండల్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో వెనుకబడిన కులాలకు 27% రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించారు. వీపీ సింగ్ 1931 జూన్ 25 న మండా ఎస్టేట్ ను పరిపాలించిన రాజపుత్ర జమీందారీ కుటుంబంలో జన్మించారు. అయన డెహ్రాడూన్ లోని కలనల్ బ్రౌన్ కేంబ్రిడ్జ్ స్కూలులోబీ అలహాబాద్, పూణె విశ్వవిద్యాలయాలలో చదివారు. రాజస్థాన్ లోని డియోగర్ – మడారియా రాజు కుమార్తె అయిన సితా కుమారిని 1955 జూన్ 25 న వివాహం చేసుకున్నారు. ఇది పెద్దలు కుదిర్చిన పెళ్ళి. ఈ వివాహం జరిగినపుడు ఆయనకు 24 సంవత్సరాలు, ఆమెకు 18 సంవత్సరాలు. 1969లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున సభ్యుడయ్యారు. 1971 లో లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1974లో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ మంత్రి వర్గంలో వాణిజ్య శాఖ ఉపమంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. 1976 నుండి 1977 వరకు వాణిజ్య శాఖామంత్రిగా తన సేవలనందించారు. 1980లో జనతా పార్టీ తరువాత ఇందిరా గాంధీ మరల ఎన్నుకో బడినప్పుడు, ఇందిర ఆయన్ని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని చేసింది. అలా 1980–82 వరకు పని చేశారు. 1983లో తిరిగి వాణిజ్య మంత్రి పదవిని పొందారు.1984 సార్వత్రిక ఎన్నికల తరువాత భారతదేశ 10వ కేబినెట్ లో ఆర్థిక మంత్రిగా రాజీవ్ గాంధీచే నియమితు డయ్యారు. బహుశా గతంలో కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక సహాయాన్ని అందించిన పారిశ్రామిక వేత్తలపై ఆదాయపు పన్ను శాఖ దాడులు జరుపుతున్నందున ఆ పదవి నుండి తొలగించ బడ్డారు. ఆర్థిక మంత్రిత్వ శాఖనుండి ప్రక్కకు తప్పించినప్పటికీ, సింగ్ కు దేశ ప్రజలలో ఉన్న జనాదరణ కారణంగా 1987 జనవరిలో రక్షణ మంత్రి బాధ్యతలను అప్పగించారు. నాలుగు వందల 155ఎంఎం శతఘ్నులను స్వీడిష్ కంపెనీ ఏబీ బోఫోర్స్ కంపెనీ నుంచి 1437 కోట్ల రూపాయల ఖర్చుతో కొనడానికి ఒప్పందం కుదిరిన విషయంలో, భారతదేశం, స్వీడన్ ప్రభుత్వాల్లోని పెద్దల మధ్య జరిగిన అవకతవకలపై దృష్టి సారించారు. ఈ అంశం రాజీవ్ గాంధీ ప్రభుత్వాన్ని కుదిపేసింది. దానిపై దర్యాప్తు చేయించడానికి ముందే ఆయనను క్యాబినెట్ నుండి తొలగించారు. ఫలితంగా సింగ్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి, లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేసాడు. 1989 ఎన్నికలలో రాజీవ్ గాంధీని పదవినుంచి తొలగించటానికి, ఆయనకు వ్యతిరేకంగా వామపక్షాలు, భారతీయ జనతా పార్టీతో కలసి ఒక కూటమి ఏర్పాటు చేయడానికి సింగ్ బాధ్యత వహించారు. 1989లో ఆయన పాత్ర భారత రాజకీయాల దిశను మార్చింది. కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వచ్చిన తరువాత సింగ్... అరుణ్ నెహ్రూ, అరిఫ్ మొహమ్మద్ ఖాన్ లతో కలసి జనమోర్చా పేరుతో ప్రతిపక్ష పార్టీని ప్రారంభించారు. అలహాబాద్ లోక్‌సభకు జరిగిన ఉపన్నికలలో సునీల్ శాస్త్రిని ఓడించి తిరిగి ఎన్నుకైనారు.1988 అక్టోబరు 11 న జనతాపార్టీ సంకీర్ణం నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ జన్మదినం సందర్భంగా రాజీవ్ గాంధీని వ్యతిరేకించే పార్టీలైన జనమోర్చా, జనతాపార్టీ, లోక్‌దళ్, కాంగ్రెస్ (ఎస్) పార్టీలను కలిపి జనతాదళ్ పార్టీని స్థాపించారు. జనతాదళ్ పార్టీకి అధ్యక్షుడైనారు. ద్రవిడ మున్నేట్ర ఖగజం, తెలుగుదేశం పార్టీ, అసోం గణపరిషత్ వంటి ప్రాంతీయ పార్టీలతో కలసి జనతాదళ్ పార్టీ నేషనల్ ఫ్రంట్ పేరుతో సంకీర్ణ దళం ఏర్పడినది. దీనికి వి.పి.సింగ్ కన్వీనరుగా, ఎన్.టి.రామారావు అధ్యక్షునిగా, పర్వతనేని ఉపేంద్ర జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. 1989 సార్వత్రిక ఎన్నికలలో నేషనల్ ఫ్రంటు, కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలైన భారతీయ జనతా పార్టీ, వామపక్ష పార్టీల (రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలను)తో కలసి సీట్ల సర్దుబాటు చేసుకొని పోటీ చేసింది. అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీల నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా వంటి వామపక్షాలు ప్రభుత్వం బయటి నుండి మద్దతు ఇవ్వడంతో ప్రభుత్వం ఏర్పడింది. పార్లెమెంటు సెంట్రల్ హాల్ లో 1989 డిసెంబరు 1 జరిగిన సమవేశం ద్వారా వి.పి.సింగ్ ప్రధానమంత్రిగా ఎన్నుకోబడి, 1989 డిసెంబరు 2 న భారత దేశ 7వ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి, 1990 నవంబరు 10 వరకు ఒక సంవత్సరం లోపే ప్రధానమంత్రిగా పనిచేసారు. మార్చి 1990 లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో సింగ్ సంకీర్ణ పభుత్వం పార్లమెంటు లోని రెండు సభలలో నియంత్రణ సాధించింది. ఈ కాలంలో జనతాదళ్ పార్టీ ఐదు రాష్ట్రాలలో అధికారం చేజిక్కించుకుంది. హర్యానా రాష్ట్రంలోని ఓం ప్రకాష్ చౌతాలా ప్రభుత్వం, గుజరాత్ లోని చిమన్ భాయ్ పటేల్ ప్రభుత్వం, ఒడిశాలోని బిజూ పట్నాయక్ ప్రభుత్వం, బీహార్ లోని లాలూ ప్రసాద్ యాదవ్ ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ లోని ములాయం సింగ్ యదవ్ ప్రభుత్వాలను జనతాదళ్ పార్టీ ఏర్పరచింది. నేషనల్ ఫ్రంటులోని మిత్రపక్షాలైన ఎన్.టి రమారావు, ప్రఫుల్ల కుమార్ మహంతా కూడా ప్రభుత్వాలను ఏర్పరచారు. జనతాదళ్ కేరళ రాష్ట్రంలోని ఇ.కె.నాయనార్ తో, రాజస్థాన్ లో భైరాన్ సింగ్ షెకావత్ తో కూడా అధికారాన్ని పంచుకుంది.మండల్ కమిషన్ భారత దేశంలోని సామాజిక, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పరిస్థితులని అధ్యయనం చేసే కమీషన్. దీనిని 1979 జనవరి 1 న అప్పటి జనతాపార్టీ కి చెందిన భారత ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ చే ప్రారంభించ బడినది. ఆ కాలంలో ఏర్పాటు చేసిన కమిషన్ ఛైర్మన్ గా బి.పి.మండల్ వ్యవహరించారు. అయన రూపొందించిన మండల్ కమిషన్ నివేదిక భారత దేశంలో వెనుక బడిన తరగతులు, యితర వెనుక బడిన తరగతులుగా సూచించ బడిన కులాలకు సామాన్య జన స్రవంతిలో అనుసంధానం చేసే మార్గాలను అధ్యయనం చేసి క్రమ బద్ధము, న్యాయ బద్ధమూ అయిన విధాన నిర్మాణాన్ని ప్రభుత్వానికి సమర్పించింది. కానీ ఆ సమయానికి మురార్జీ దేశాయి ప్రధాని పదవినుండి వైదొలగ వలసి వచ్చింది. తరువాత కాంగ్రెస్ పాలనలో సుమారు 10 సంవత్సరాలు మండల్ కమిషన్ నివేదిక బుట్ట దాఖలు అయిపోయింది.

## ఐ ఐ ఐ టీ కి ఏడుగురు విద్యార్థులు ఎంపిక.



మన గళం అవుకు నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలో ఏడుగురు విద్యార్థులు ఐ ఐ ఐ టీ కి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ రావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం వెలువడిన ఐ ఐ ఐ టీ ఫలితాలలో ఏడుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారు వారిలో మండలంలోని గుండ్ల సింగవరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యనభ్యసించిన పూజిత, అవుకు బాలికల పాఠశాలలో విద్యనభ్యసించిన నాగ వైష్ణవి, పట్టణంలోని మదర్ మోడల్ స్కూల్ లో సుగాలి శ్రీవాణి, పట్టణంలోని ఆదర్శ పాఠశాలల్లో విద్యనభ్యసించిన రాకేష్ , జీవన్, గౌతం, సుప్రజోష్ణకు త్రిబుల్ ఐటీ లో సీట్ సాధించి నట్లు తెలిపారు. సీట్ సాధించిన విద్యార్థులకు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## నంద్యాల జిల్లా శ్రీశైలం లో భద్రతా బలోపేతం.



మనగళం శ్రీశైలం : ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని నంద్యాల జిల్లా %శ్రా% శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు,ఆత్మకూరు రామాంజి నాయక్ గారి సూచనల మేరకు మంగళవారం ఉదయం శ్రీశైలంలో పోలీసులతో పాటు, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక పోలీసు బృందాలచే తనిఖీలు చేపట్టారు. శ్రీశైలం పోలీస్ స్టేషన్ పరిధిలో , బస్టాండ్ పరిసర ప్రాంతాలు, సరిహద్దుల్లో, వసతి గృహాలు, గుడి పరిసర ప్రాంతాలు, చెక్ పోస్టులలో, శ్రీశైలం అంతటా తనిఖీలు కొనసాగించారు.అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. పుణ్యక్షేత్రమైన శ్రీశైలం దేవస్థానం పరిసర ప్రాంతాల్లో , ఏవైనా అనుమానాస్పద వస్తువులు ఉన్నాయేమోనని ముందస్తు జాగ్రత్తగా ఈ తనిఖీలు చేపట్టబడ్డాయి. బాంబ్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్‌లు ఆలయం చుట్టుపక్కల, పార్కింగ్ స్థలాలు, ప్రయాణికుల విశ్రాంతి గదులు, బస్ స్టాండ్, కల్యాణకట్టా ప్రాంతాలు తదితర ప్రదేశాల్లో శ్రద్ధతో తనిఖీలు నిర్వహించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ముందస్తు జాగ్రత్తలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అనుమానాస్పద వ్యక్తులు గాని , అనుమానాస్పద వస్తువులు గాని తారసపడితే వెంటనే 100,112,సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రజల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యత అని, భద్రతా చర్యలు నిరంతరంగా కొనసాగుతాయని పేర్కొన్నారు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయం,
నంద్యాల.

## జులై 9న జరుగు దేశ వ్యాప్తం సమ్మెను జయప్రదం చేయండి :



మన గళం : కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు జూలై 9న జరుగుతున్నటువంటి దేశవ్యాప్త సావత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి రఘురామమూర్తి పి సుంకయ్య ఏఐటియుసి డోన్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శి అన్వర్ అబ్బాస్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రజిత అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు ఎస్తేరమ్మ ఉద్యోగ కార్మికులకు పిలుపునిచ్చారు.సందర్భంగా రఘు రామ్మూర్తి సుంకయ్య మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక కార్మిక హక్కుల హరిస్తు 44 కార్మిక సంక్షేమ చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చి కార్మికులు యూనియన్ పెట్టుకోకుండా సంఘ నిర్మాణం చేసుకోకుండా కార్మిక హక్కులు సాధించేందుకు సమ్మెను చేయకుండా కనీస వేతనాలు అడిగేటువంటి బేరసారాలను మొత్తం కార్పొరేట్ పెట్టుబడుదారుల కబంధహస్తాలలోకి నెట్టి కార్మికులను బానిసలుగా చేసే దుర్మార్గమైన చట్టాలు తీసుకురావడం కేంద్ర ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంపన్న వర్గాలు ఆదాని అంబానీ లాంటి ఆర్థిక దోపిడీదారులను శ్రమ దోపిడి దారులను అడ్డుకొని అంతం చేసేందుకు ఏఐటియుసి ఎర్రజెండా నాయకత్వంలో కార్మికులు ఉద్యోగ సంఘాలను కలుపుకొని జులై 9న ఉద్యోగ కార్మిక మహా పోరాటాన్ని చేయడానికి సన్నద్ధం చేయాల్సిన అవసరం ఆసన్నమైనదని కార్మికులంతా ఏకమై ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు

.నరేంద్ర మోడీ

10 సంవత్సరాల కాలంలో కార్మిక శ్రమ దోపిడీ నిత్యావసర ధరల పెరుగుదల నిరుద్యోగం ఆకలి పెరిగాయని వీటితో పాటు 8 గంటల పని విధానం 12, 16 గంటలు పెంచి కార్మిక శ్రమ దోపిడీకి పాల్పడుతున్నటువంటి కార్మిక ద్రోహి నరేంద్రమోడీని ఆగ్రహించారు ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ ఓడరేవులు విమానాశ్రయాలు విశాఖ ఉక్కు బొగ్గు గనులు జాతీయ రహదారులు రక్షణ రంగం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేటర్ల కార్పొరేట్ సంస్థలకు కావు కావు మంటూ కమలనాధులు కార్పొరేట్లకు దాసోహమై దేశ సంపదను కొల్లగొడుతున్నారని ఇలాంటి పాలకులు తాడోపేడో తేల్చుకునేందుకు కార్మిక వర్గం మరింత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాల్సినంత అవసరం ఉందని మునిసిపల్ మెడికలు విద్యా వైద్యం అన్ని రంగాలన్నీ కూడా ప్రైవేటీకరణ చేయడమే కాక కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెట్టి చాకిరి చేయిస్తూ వేతనాలు పెంచకుండా మోసం చేస్తున్నారని హక్కులు అడిగితే ఉద్యోగం నుండి నుండి తొలగిస్తామని బెదిరిస్తున్నారు ఈ పాలకుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా ఉద్యోగులు కార్మికులు పేదలు మహిళల్లో విద్యార్థులు నిరుద్యోగులు రైతులు మేధావులు సమ్మెలో పాల్గొని ప్రభుత్వాలకు కళ్ళు తెరిపించాలని ప్రభుత్వాలు చేసే దోపిడీ మానుకో పోతే అంతిమంగా మీరు కూర్చునే కుర్చీలు లాగేస్తామని హెచ్చరించారు.

## బెస్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్ కొనాలనుకుంటున్నారా..?



మన గళం, బజాజ్ కంపెనీకి మన దేశంలో ఉన్న ఆదరణ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆ సంస్థ నుంచి విడుదలైన చేతక్ 3001 ఇ– స్కూటర్‌కు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. దీని ధర రూ.99,900 (ఎక్స్‌షోరూమ్) మాత్రమే. చేతక్ లైనప్‌లో అత్యంత తక్కువ ధరకు లభించే స్కూటర్ కూడా ఇదే. పైగా పట్టణంలో రాకపోకలకు వీలుగా దీన్ని రూపొందించారు. మరో వైపు సుజుకీ కంపెనీ నుంచి ఇ–యాక్సెస్ పేరుతో తొలి ఎలక్ట్రిక్ స్కూటర్ విడుదల కానుంది. దీనిపై కూడా మార్కెట్‌లో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో? ఉన్న అన్ని ఎలక్ట్రిక్ స్కూటర్ల కంటే బజాజ్ చేతక్ 3001 ధర తక్కువగా ఉంది. కేవలం రూ.లక్ష లోపు ధరలోనే అందుబాటులోకి తీసుకువచ్చారు. సుజుకీ ఇ–యాక్సెస్ ధరను అధికారికంగా వెల్లడించలేదు. మార్కెట్ నిపుణుల అంచనాల ప్రకారం రూ.1.10 లక్షల నుంచి రూ.1.25 లక్షలు ఉంటుందని అంచనా. బజాజ్ చేతక్ 3001లో 3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. పూర్తిస్థాయిలో సింగిల్ చార్జింగ్‌పై సుమారు 127 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గంటకు గరిష్టంగా 63 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేయవచ్చు. సుమారు నాలుగు గంటల్లో సున్నా నుంచి 80 శాతం వరకూ బ్యాటరీని చార్జింగ్ చేసుకోవచ్చు. అయితే ఫాస్ట్ చార్జింగ్ సామర్థ్యం లేదు. సుజుకీ ఇ–యాక్సెస్‌లో కూడా 3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ అమర్చారు. పూర్తిస్థాయి చార్జింగ్‌తో 95 కిలోమీటర్ల పరిధి ఇస్తుంది. దీనిలోని లిథియం ఐరన్ ఫాస్పేట్ బ్యాటరీ సెల్స్ పరిధి కంటే భద్రత, మన్నికను పెంచుతాయని కంపెనీ చెబుతోంది. ఫాస్ట్ చార్జర్‌తో కేవలం 2.45 గంటల్లో బ్యాటరీని చార్జింగ్ చేసుకోవచ్చు. ప్రామాణిక చార్జర్‌తో సుమారు 6.30 గంటలు పడుతుంది. గంటకు 71 కిలోమీటర్ల వేగంతో ఈ స్కూటర్ పరుగులు పెడుతుంది. బజాజ్ చేతక్ 3001, సుజుకీ ఇ–యాక్సెస్ స్కూటర్లు రెండు ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. అయితే వేగవంతమైన చార్జింగ్ అవసరం లేకుండా, తక్కువ ధరకు బెస్ట్ ?స్కూటర్ పొందాలనుకునే వారికి బజాజ్‌చేతక్ బాగుంటుంది. కాగా.. ఫాస్ట్ చార్జింగ్, టాప్ స్పీడ్ కావాలనుకుంటే సుజుకీ ఇ–యాక్సెస్ మంచి ఎంపిక.

## రుణాలకు పెరుగుతున్న డిమాండ్.. ఆ లోన్ల మధ్య తేడాలివే.. !




మన గళం, సాధారణంగా బ్యాంకుల వద్ద విద్యారుణం తీసుకుని ఉన్నత విద్యను అభ్యసిస్తారు. మరికొందరు ?వ్యక్తిగత రుణాలను తీసుకుని, వాటిని చదువుకు ఉపయోగిస్తారు. ఈ నేపథ్యంలో ఈ రెండు రకాల రుణాల మధ్య తేడాలేమిటి, రెండింటిలో ఏది మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం. విద్యా రుణాలను చదువుకోవటానికి మాత్రమే మంజూరు చేస్తారు. వీటిని ఉపయోగించుకుని మన దేశంతో పాటు విదేశాల్లో కూడా చదువు కోవచ్చు. తక్కువ వడ్డీ రేటుతో పాటు రుణం తీర్చడానికి ఎక్కువ సమయం ఉంటుంది. విద్యార్థులు తమ చదువు పూర్తయిన తర్వాత, ఉద్యోగం చేరిన అనంతరం విద్యా రుణాన్ని చెల్లించడం మొదలుపెట్టవచ్చు. అయితే బ్యాంకుల నుంచి విద్యారుణం పొందటానికి వివిధ పత్రాలు చాలా అవసరం. అడ్మిషన్ నిర్ధారణ, కోర్సు ఫీజు షెడ్యూల్ తదితర సమగ్రమైన డాక్యుమెంట్ల సమర్పించాలి. అన్నిపత్రాలను పరిశీలించిన తర్వాతనే రుణం మంజూరు చేస్తారు. పర్సనల్ రుణాలను వ్యక్తిగత ఖర్చులు, అవసరాల కోసం తీసుకుంటారు. వివాహం, ఇంటి నిర్మాణం, చదువు, వైద్యం.. ఇలా అన్ని అవసరాలకూ వీటిని వాడుకోవచ్చు. వ్యక్తిగత రుణాలను బ్యాంకులు త్వరగానే మంజూరు చేస్తాయి. కానీ వీటికి వడ్డీరేటు ఎక్కువ. మంచి క్రెడిట్ స్కోర్ ఉంటే ఒక్క రోజు లోనే రుణం పొందే అవకాశం ఉంటుంది. ఈ రుణ వాయిదాలు చెల్లింపులకు సమయం ఉండదు. రుణం తీసుకున్న తర్వాత నెల నుంచే ఈఎంఐల రూపంలో కట్టడం ప్రారంభించాలి. విద్యారుణాలు, వ్యక్తిగత రుణాల మధ్య తేడా ఏమిటంటే వాటి వడ్డీరేటు, చెల్లించే కాలపరిమితి అని చెప్పవచ్చు. విద్యారుణాలను సుమారు 15 ఏళ్ల వరకూ తక్కువ వడ్డీతో చెల్లించే అవకాశం ఉంటుంది. నెలవారీ వాయిదాలు కూడా చాలా తక్కువగా ఉంటాయి. మరో వైపు వ్యక్తిగత రుణాలకు వడ్డీరేటు ఎక్కువ. సుమారు ఐదేళ్ల వరకూ మాత్రమే కాలవ్యవధి ఉంటుంది.

# రెడ్ బనానా బెనిఫిట్స్ తెలిస్తే వదలరు..!

మన గళం, మనలో సాధారణంగా చాలామంది ఎక్కువగా అరటి పండ్లు అంటే గ్రీన్ లేదా ఎల్లో అరటి పండ్ల ను మాత్రమే చూసి ఉంటారు.. అయితే ఎర్రటి అరటి పండ్లు చాలా అరుదుగా చూస్తూ ఉంటాము.సాధారణ అరటి పండ్లలో కంటే ఇందులో ఎక్కువగా పోషకాలు ఉంటాయని నిపుణులు సైతం వెల్లడిస్తున్నారు.. మన దగ్గర ఎప్పుడు దొరికేటువంటి పండ్లతో పోలిస్తే ఇందులో విటమిన్స్ పోషకాలు కూడా చాలా ఎక్కువగానే ఉంటాయి. అరటి పండ్లు ఆరోగ్యానికి ఆరోగ్యం జీర్ణక్రియకు కూడా దివ్య ఔషధంగా పనిచేస్తాయని తెలుపుతున్నారు..ఎర్రటి అరటి పండ్లు అధికంగా ఫైబర్ కంటెంట్ ఉండడం వల్ల ఒకటి తిన్న కడుపు నిండినట్టుగా అనిపిస్తుంది దీంతో సులువుగా బరువు తగ్గడానికి అవకాశం ఉంటుంది.ఎర్రటి అరటి పండ్లు పొటాషియం కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల ఇది రక్తపోటును సైతం తగ్గించేస్తుంది.. అలాగే ఇందులో ఉండేటువంటి ఫైబర్ వల్ల ప్రేగు కదలికలు కూడా చాలా మెరుగుపడతాయని నిపుణులు వెల్లడిస్తున్నారు.ఎర్రటి అరటి పండ్లలలో కెరోటినాయిడ్స్ , డోపమైన్, విటమిన్ సి వంటివి పుష్కలంగా ఉండడం వల్ల ఇది క్యాన్సర్ గుండె జబ్బుల భారీ నుంచి చాలామందిని విముక్తి చేస్తుందట. వీటితోపాటు ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులను కూడా దూరం చేస్తుందట.ఎర్ర అరటిపండ్లలో బీటా కెరటిన్ చాలా సమృద్ధిగా ఉంటుంది.. రోగ నిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది.. అలాగే బ్యాక్టీరియా వైరస్ ఇతరత్రా హానికరమైన సూక్ష్మజీవులను కూడా మన శరీరంలో లేకుండా చేస్తుందట. సాధారణ అరటిపండ్లలో ఉండేటువంటి చక్కెర స్థాయిలు ఎర్రటి అరటి పండ్లలో చాలా తక్కువగా లభిస్తాయి. అందుకే షుగర్ పేషెంట్లు కూడా వీటిని తినవచ్చు. అలాగే ఎర్ర అరటి పండులో ఉండేటువంటి విటమిన్ ఏ వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.ఇందులో కెరోటి నాయిడ్స్ ఉండడంవల్ల.. చర్మం మీద ఏవైనా మచ్చలు వంటివి తొలగిపోతాయి. అందుకే చాలామంది ఈ ఎర్రటి అరటి పనులు కాస్త ధర ఎక్కువైన కొని తింటూ ఉంటారు.

# నేటి బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..



ముల్లంగి వల్ల అందమే కాదు ఆరోగ్యం కూడా..?మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతల నడుమ బంగారం, వెండి ధరల్లో ప్రస్తుతం స్వల్పంగా ఒడిదుడుకులు కనిపిస్తున్నాయి. నిన్నటితో పోలిస్తే నేడు బంగారం ధరలు కొద్దిగా తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం 10 గ్రాముల 24 క్యారెట్‌ల బంగారం ధర రూ.1,00,830గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.92,440. ఇక 18 క్యారెట్‌ల 10 గ్రాముల బంగారం ధర రూ.75,630గా ఉంది. ఇక కిలో వెండి ధర రూ.1,09,900 గా, ప్లాటినం ధర 10 గ్రాములకు రూ.35,930గా ఉంది. వివిధ నగరాల్లో బంగారం (24కే, 22కే, 18కే) ధరలు ,చెన్నై రూ.1,00,680, రూ.92,290, రూ.75,990, ముంబయి రూ.1,00,680, రూ.92,290, రూ.75,510, ఢిల్లీ రూ.1,00,830, రూ.92,440, రూ.75,630, కోల్‌కతా రూ.1,00,680, రూ.92,290, రూ.75,510, బెంగళూరు రూ.1,00,680, రూ.92,290, రూ.75,510, హైదరాబాద్ రూ.1,00,680, రూ.92,290, రూ.75,510, కేరళ రూ.1,00,680, రూ.92,290, రూ.75,510, పుణే రూ.1,00,680, రూ.92,290, రూ.75,510 , వడోదరా రూ.1,00,730, రూ.92,340, రూ.75,550, అహ్మదాబాద్ రూ.1,00,730, రూ.92,340, రూ.75,550

వెండి ధరలు(కిలో)

చెన్నై రూ.1,19,900, ముంబయి రూ.1,09,900, ఢిల్లీ రూ.1,09,900, కోల్‌కతా రూ.1,09,900, బెంగళూరు రూ.1,09,900, హైదరాబాద్ రూ.1,19,900 , కేరళ రూ.1,19,900, పుణే రూ.1,09,900, వడోదరా రూ.1,09,900, అహ్మదాబాద్ %–% రూ.1,09,900

## దొండకాయ తింటే మతిమరుపు వస్తుందా..!



మన గళం, మనకి సాధారణంగా దొరికేటువంటి వాటిలో దొండకాయ కూడా ఒకటి.. రోజువారీగా వండుకొని కూరగాయలలో దొండకాయ ఫ్రై ని కూడా చాలామంది తినడానికి ఇష్టపడుతూ ఉంటారు. అయితే మరి కొంతమంది వీటిని తినడానికి దూరంగా ఉంటారు. ఎందుకంటే మతిమరుపు వస్తుందని భ్రమలో చాలామంది ఉంటారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ విషయం వినిపిస్తూనే ఉంది.. కానీ దొండకాయ తింటే మతిమరుపు వస్తుందని విషయం మాత్రం ఎక్కడ ప్రూవ్ చేయలేకపోయారు.. అయితే మరికొన్ని అధ్యయనాలలో మాత్రం బెండకాయ తినడం వల్ల చాలా మైండ్ షార్ప్నెష్ గా మారుతుందని తెలివితేటలు కూడా పెరుగుతాయని వెల్లడించారు.దొండకాయ వల్ల ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే.. దొండకాయ మాగింది తిన్న.. పచ్చివి కూర చేసుకొని తిన్న పోషకాలు మాత్రం పుష్కలంగా లభిస్తాయి.. దొండకాయలలో ఉండేటువంటి మెగ్నీషియం ఐరన్ క్యాల్షియం పొటాష్, జింక్ ,ఫైబర్ ,ప్రోటీన్స్ వంటివి ఎక్కువగా లభిస్తాయి.. అందుకే ఈ దొండకాయలను వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే తినడం మంచిదని వైద్యులు కూడా తెలియజేస్తున్నారు. రక్తహీన సమస్యతో ఇబ్బంది పడేవారు ఈ దొండకాయని తినడం మంచిదని తెలియజేస్తున్నారు. ముఖ్యంగా దొండకాయ ఐరన్ లోపాన్ని సైతం తగ్గిస్తుందని రక్తహీనతను కూడా దూరం చేస్తుందని.. దొండకాయలలో ఉండే విటమిన్ –దీ నాడీ వ్యవస్థ మీద కూడా పనిచేస్తుందని తెలియజేస్తున్నారు.షుగర్ పేషెంట్లు కూడా దొండకాయను తమ డైట్లో చేసుకొని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రించవచ్చు. దొండకాయను తినడం వల్ల అందులో ఉండే ఫైబర్ కంటెంట్ వల్ల జీర్ణశక్తి కూడా మెరుగుపరిచేలా చేస్తుంది. మలబద్ధక సమస్యను సైతం నివారించడానికి కూడా ఇది చాలా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా మాగిన దొండకాయలను తినడం వల్ల రుచికి రుచి పోషకాలకు పోషకాలు కూడా అందుతాయి.. ముఖ్యంగా ఇందులో ఉండే గింజలు కూడా శరీరానికి చాలా ఉపయోగపడతాయి. అందుకే దొండకాయలు తినడం వల్ల ఎలాంటి మతిమరుపు రాదని చెప్పవచ్చు

# ముల్లంగి వల్ల అందమే కాదు ఆరోగ్యం కూడా..?



మన గళం, మనకు దొరికేటువంటి కాయగూరలలో పలు రకాల దివ్యమైన ఔషధా గుణాలు కూడా పుష్కలంగా ఉంటాయి.. ముఖ్యంగా ముల్లంగి కూడా ఒకటి.. ముల్లంగి తినడానికి చాలామంది ఇష్టపడరు.కానీ ఇందు వల్ల కలిగేటువంటి లాభాలు తెలిస్తే ఖచ్చితంగా తినకుండా ఉండరు.. కిడ్నీలోని రాళ్ళను సైతం తొలగించడానికి ఈ ముల్లంగి చాలా ఉపయోగపడుతుందని వైద్యుల పరిశోధనలో కూడా తెలియజేశారు. కడుపులో లైనింగ్ ను బలోపేతం చేసి పేగును రక్షించడానికి చాలా ఉపయోగపడుతుంది ముల్లంగి.. ముల్లంగిలో విటమిన్ సి అనేది చాలా పుష్కలంగా లభిస్తుంది. ఇది చర్మానికి చాలా ముఖ్యము. చర్మం ఆరోగ్యంగా ఉండడానికి ఇందులో ఉత్పత్తి అయ్యే కొల్లాజెన్ చర్మాన్ని మెరుగుపరుస్తుంది. ముల్లంగి తినడం వల్ల ఎముకలు ఇతరత్రా బంధన కణజాలాలను నిర్మించడానికి కూడా చాలా ఉపయోగపడుతుంది. ముల్లంగిలో ఎక్కువగా పొటాషియం వంటి పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటు సమతుల్యం కూడా చేయడంలో చాలా సహాయపడుతుందట. పొటాషియం ముల్లంగిలో ఎక్కువగా ఉండడం వల్ల రక్తపోటును సమర్థవంతంగా తగ్గిస్తుంది.ముల్లంగిని ఎన్నో రకాలుగా అయినా మనం తినవచ్చు.. ముల్లంగి ఫ్రై.. లేకపోతే సాంబార్లో అయినా వేసుకోవచ్చు ముల్లంగి ఊరుగాయను కూడా చేసుకోవచ్చు.. ముల్లంగిని ఖాళీ కడుపుతో తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఉండేటువంటి పీచు పదార్థాలు మలబద్ధక సమస్యను కూడా నివారిస్తాయి.. ముల్లంగిని వారంలో రెండు మూడు రోజులైనా తీసుకుంటే జీర్ణ వ్యవస్థ కూడా పూర్తిగా ఆరోగ్యంగా ఉంటుందట. ముల్లంగి ఆకులు కూడా జీర్ణక్రియ పైన ఎక్కువగా ప్రభావాన్ని చూపించేలా చేస్తాయి. బరువు తగ్గాలనుకునే వారికి ముల్లంగి ఉత్తమమైనది. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణమయ్యే కార్బోహైడ్రేట్లు కూడా ఎక్కువగా కలిగి ఉంటుంది. చాలా తక్కువ క్యాలరీలు కూడా కలిగి ఉంటుంది. ముల్లంగి రసం లోకి కాస్త ఉప్పును కలిపి తాగడం వల్ల పైల్స్ సమస్యను కూడా దూరం చేస్తుందట. ఇవే కాకుండా అనేక రకాల ప్రయోజనాలు కూడా ముల్లంగిలో ఉన్నవి.

# ఇంతకీ వేసవిలో గుడ్లు తినాలా, వద్దా..?



మన గళం, గుడ్లు మంచి పోషకాహారం. రోజూ గుడ్డును తినడం వల్ల మన శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. గుడ్డు పోషకాలు, ఖనిజాలు, విటమిన్లతో నిండిన బలవర్ధక ఆహారం. అలాంటి గుడ్డును ఎక్కువగా తింటే శరీరంలో వేడి పెరిగి పొట్టకు సంబంధించిన సమస్యలు వస్తాయని కూడా అంటుంటారు. అయితే, ఎండాకాలం వచ్చిందంటే గుడ్లు తినడం మానేయాలి అనుకుంటారు చాలా మంది. గుడ్డు శరీర ఉష్ణోగ్రతను పెంచుతుందని నమ్ముతారు. కాబట్టి, వేసవిలో గుడ్లు తినకూడదని చెబుతారు. కానీ, వేసవిలో గుడ్డు తింటే ఏమవుతుందో ఇక్కడ తెలుసుకుందాం.. గుడ్డు తీసుకోవడం కారణంగా శరీరంలో వేడి పెరగదు. ఇందులోని సోడియం,. పొటాషియం, ఫాస్పరస్ వంటి ఎలక్ట్రోలైట్లు ఉన్నాయి. ఇవి ద్రవ సమతుల్యతను కాపాడుకోవడానికి కీలకమైనవి. వేడి వాతావరణంలో ఇవి తీసుకోవడం వల్ల వేడి పెరగదు. వేసవిలో గుడ్లు తీసుకోవడం వల్ల శరీరం పోషకాహార లోపంతో బాధపడకుండా ఉంటుంది. వాస్తవానికి, గుడ్లలోని విటమిన్ బి12 మరియు కోలిన్ మెదడును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అలాగే గుడ్లలో ఉండే ఐరన్, జింక్ శరీరంలోని రోగ నిరోధక శక్తిని పటిష్టం చేసి వేసవి వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుంది. అల్పాహారంగా ఉడికించిన గుడ్డు తినండి. ఉడికించిన గుడ్డు సులభంగా జీర్ణమవుతుంది. ఆమ్లెట్ వేసుకోండి. కానీ తక్కువ నూనె వాడండి. మీరు కూరగాయలు, చీజ్ లేదా చికెన్ వంటి వాటిని యాడ్ చేసుకుని ఆమ్లెట్ వేసుకోవటం వల్ల మీ బ్రేక్‌ఫాస్ట్ మరింత పోషకమైనదిగా తయారు చేసుకోవచ్చు. మీరు తీసుకునే సలాడ్‌లో తరిగిన గుడ్లను వేసుకోవటం వల్ల ప్రోటీన్ పరిమాణం పెరుగుతుంది. రుచిగా మారుతుంది. అయితే, ఇక్కడ గుడ్లను బాగా ఉడికించాలి. లేదా బాగా ఫ్రై చెయ్యాలి.. పచ్చి గుడ్లను తినకూడదు. వాటిలో ఒకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. అది గుడ్డును విషపూరితంగా మార్చే అవకాశం ఉంది. వేసవిలో ఈ బ్యాక్టీరియా బాగా పెరుగుతుంది. అందువల్ల వేసవిలో గుడ్లు తక్కువగా తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# మీరు మొదటిసారి తల్లి అయ్యాయా?



మన గళం, తల్లి కావడం చాలా అందమైన అనుభూతి. పిల్లల పెంపకం కోసం, అతని ప్రతి ఆనందం కోసం తల్లి చాలా చేస్తుంది. అయితే ఈ ప్రయాణం అంత సులభం కాదు. ప్రారంభంలో ఒక బిడ్డ పుట్టినప్పుడు ఇది తల్లికి చాలా సంతోషకరమైన సమయం.అయితే దీనితో పాటు వారిపై భారీ బాధ్యత కూడా వస్తుంది. పిల్లల పోషణకు చాలా బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఈ సమయంలో స్త్రీలలో అనేక రకాల శారీరక మార్పులు కూడా కనిపిస్తాయి. దీంతో వారు అనేక రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. అటువంటి పరిస్థితిలో ఇవన్నీ వారి మానసిక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. చాలా సార్లు మహిళలు ప్రసవానంతర డిప్రెషన్‌కు గురవుతారు. మీరు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే చిన్న బాధ్యతను మరింత మెరుగ్గా నిర్వర్తించగలుగుతారు. అందువల్ల మొదటిసారి తల్లి అయిన తర్వాత, మీరు మీ శారీరక, మానసిక ఆరోగ్యం రెండింటినీ జాగ్రత్తగా చూసుకోవాలి. విశ్రాంతి, చికిత్సతో శరీర వ్యాధులు నయమవుతాయి. కానీ మీ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మీ ఇష్టం. ఈ సమయంలో మీరు ఈ విషయాలపై శ్రద్ధ వహించాలి.


మీ కోసం సమయం తీసుకోండి: బిడ్డను కన్న తరువాత అతనిని జాగ్రత్తగా చూసుకోవడం, అతని కోసం సమయం కేటాయించడం చాలా ముఖ్యం. అయితే రోజంతా మీ కోసం కొంత సమయాన్ని వెచ్చించండి. అందులో మీకు సంతోషాన్ని కలిగించే పనులను మీరు చేయవచ్చు.

మార్పును అంగీకరించండి: తల్లి అయిన తర్వాత మనం అనేక మార్పులకు లోనవుతారని, అందులో శారీరక మార్పులు కూడా ఉంటాయని మనందరికీ తెలుసు. మీరు ఈ మార్పులను ఎంత సంతోషంగా స్వీకరిస్తారో అది మీకు అంత మంచిది. అందువల్ల, మీ ఆలోచనను సానుకూలంగా ఉంచుకోండి. అలాగే మీ మనస్సులోకి ఎలాంటి ప్రతికూల ఆలోచనలు రానివ్వవద్దు. దీనితో పాటు, మీ జీవితంలో వచ్చే మార్పులను నెమ్మదిగా అంగీకరించండి.

విశ్రాంతి: అలాగే విశ్రాంతి కోసం కొంత సమయం కేటాయించండి. ఈ సమయంలో మీరు కూడా కొంత విశ్రాంతి తీసుకోవాలి. పిల్లలు నిద్రపోతున్నప్పుడు మీ పనిని పూర్తి చేయడం గురించి ఆలోచించకుండా, మీరు ఒక చిన్న కునుకు తీసుకుంటే మంచిది. ఈ కాలంలో మీ ఆహారంపై కూడా శ్రద్ధ వహించండి. ఈ సమయంలో మీరు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే మీరు ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటారు.

శారీరక శ్రమ ముఖ్యం: ఇది కాకుండా, మీ దినచర్యలో కొంత శారీరక శ్రమను చేర్చుకోండి. దీని ద్వారా మనం ఇంటి పనులు కాదు, యోగా మరియు వ్యాయామం. దీని సహాయంతో మీరు మీ మానసిక మరియు శారీరక ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కొన్ని నెలల తర్వాత మీరు సాయంత్రం మీ పిల్లలతో కలిసి నడకకు వెళితే, మీరు మంచి అనుభూతి చెందుతారు. ఇది కాకుండా, పెరుగుతున్న బరువును తగ్గించడంలో కూడా ఇది మీకు సహాయకరంగా ఉంటుంది.

# ఓవర్‌నైట్ స్టార్ మారిన బాలీవుడ్ నటుడు జైదీప్ అహ్లావత్

మన గళం, 'పాతాళ్ లోక్' వెబ్ సిరీస్‌తో ఓవర్‌నైట్ స్టార్ మారిన బాలీవుడ్ నటుడు జైదీప్ అహ్లావత్. ఈ వెబ్ సిరీస్‌లో ఒక మధ్య తరగతి తండ్రిగా.. పోలీస్ స్టేషన్‌లో ఎవరు గుర్తించని ఇన్‌స్పెక్టర్‌గా జీవించేశాడు జైదీప్ అహ్లావత్. ఇప్పటికే రెండు సీజన్‌లు రాగా.. రెండు బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. అయితే పాతాళ్‌లోక్‌తో పాపులర్ అయిన ఈ నటుడు మరో బంపరాఫర్‌ని దక్కించుకున్నట్లు తెలుస్తుంది. బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ కింగ్ సినిమాలో జైదీప్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని జైదీప్ స్వయంగా వెల్లడించాడు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో జైదీప్ మాట్లాడుతూ, షారుఖ్ ఖాన్‌తో కలిసి పనిచేయడానికి ఎవరు మాత్రం నో చెబుతారని, ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ మొదట్లో తనను ఈ పాత్రకు తీసుకోవడానికి కాస్త ఆలోచించినప్పటికి, షారుఖ్ ఖాన్ స్వయంగా తనను కింగ్ చిత్రంలో భాగం కావాలని కోరారని జైదీప్ వెల్లడించారు. ఖాన్ సాబ్ ఖాన్ సాబే, ఎవరు మాత్రం ఆయన మాట కాదంటారు? అని ఆయన పేర్కొన్నారు. కింగ్ సినిమా విషయానికి వస్తే.. ఈ చిత్రం స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో షారుఖ్ ఖాన్ కుమార్తె సుహానా ఖాన్ కూడా కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్ సంబంధించి మరిన్ని వివరాల కోసం అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఐకాన్ మూవీ కోసం వేరే హీరోని తీసుకునే ఆలోచనలో ఉన్నాం : దిల్ రాజు




మన గళం, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అభిమానులను చాలా కాలంగా ఊరిస్తూ వస్తున్న చిత్రం 'ఐకాన్. పుష్ప సినిమాకు ముందు ఈ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రాజెక్ట్ అల్లు అర్జున్‌తో రద్దయినట్లు నిర్మాత దిల్ రాజు ప్రకటించాడు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌తో వేరే హీరోతో ముందుకు వెళ్తుందని ఆయన వెల్లడించారు. 'వకీల్ సాబ్' దర్శకుడు వేణు శ్రీరామ్ అల్లు అర్జున్ కోసం 'ఐకాన్' కథను సిద్ధం చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి అధికారికంగా ఒక పోస్టర్‌ను కూడా వదిలారు.ఔ అయితే, 'పుష్ప' సినిమాతో అల్లు అర్జున్ బిజీ కావడంతో, ఈ ప్రాజెక్టు ఆలస్యమవుతూ వచ్చింది. ఈ మధ్యలో వేణు శ్రీరామ్ నానితో 'తమ్ముడు' అనే మరో కథను సిద్ధం చేసుకున్నారు. అయితే పుష్ప సినిమాతో అల్లు అర్జున్‌కి వచ్చిన క్రేజ్ కారణంగా ఐకాన్ చిత్రం అల్లు అర్జున్ సెట్ కాదని మేకర్స్ ఆలోచించినట్లు సమాచారం. ఇదే విషయంపై దిల్ రాజు మాట్లాడుతూ.. అల్లు అర్జున్ ప్రస్తుతం ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా 'ఐకాన్' సినిమా చేసే అవకాశం లేదు. అందుకే ఈ మూవీ కోసం వేరే హీరోని తీసుకునే ఆలోచనలో ఉన్నాం. 'తమ్ముడు' విడుదలైన తర్వాత వేణు శ్రీరామ్ 'ఐకాన్' స్క్రిప్ట్‌ను ముందుకు తీసుకెళ్తారు. ఇది యూనివర్సల్ స్క్రిప్ట్. హ్యూమన్ ఎమోషన్స్‌తో కూడిన ఒక యాక్షన్ ఫిలిం ఇది" అని వెల్లడించారు.



# హీరోయిన్‌గా కనిపించి ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ : డేజ్లింగ్ ఇవానా.

మన గళం, కేరళలోని చంగనాచెరిలో ఓ ముస్లిం కుటుంబంలో జన్మించింది అందాల తార ఇవానా. అలీనా షాజీ ఈమె అసలు పేరు. ఈ వయ్యారి తండ్రి పేరు షాజీ చెరియన్. లియో, లయ అనే ఇద్దరు కవల సోదరుడు, సోదరి కూడా ఉన్నారు ఈ ముద్దుగుమ్మకి. కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలోని కేరళ యూనివర్సిటీ నుంచి బికామ్ డిగ్రీ పట్టా పొందింది ఈ వయ్యారి. 12 ఏళ్ల వయస్సులోనే 2012 మలయాళీ చిత్రం మాస్టర్స్‌లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా తన యాక్టింగ్ కెరీర్ ప్రారంభించింది. తమిళ చిత్రం నాచియార్‌లో ఈ బ్యూటీ నటనకి తమిళంలో సిమ్మా, ఫిల్మ్‌ఫేర్ వేదికల్లో ఉత్తమ డెబ్యూ నటిగా అవార్డులు అందుకుంది. 2022లో ప్రదీప్ రంగనాథన్‌కి జోడిగా తమిళ రొమాంటిక్ కామెడీ సినిమా లవ్ టుడేలో తొలిసారి కథానాయకిగా నటించింది. తర్వాత 2023లో కోలీవుడ్ ఇండస్ట్రీలో , మతిమారన్ అనే చిత్రాల్లో ప్రధాన పాత్రల్లో నటించింది ఈ అందాల భామ. 2024లో కల్వన్ అనే తమిళ్ కామెడీ డ్రామాలో హీరోయిన్‌గా కనిపించి ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. 2025లో ప్రదీప్ రంగనాథన్ హీరోగా తెరకెక్కిన డ్రాగన్ సినిమలో అతిధి పాత్రలో కనిపించింది ఈ బ్యూటీ. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా రూపొందిన రొమాంటిక్ కామెడీ సినిమా సింగల్‌తో హీరోయిన్‌గా తెలుగు చలనచిత్ర తెరంగేట్రం చేసింది. ఈ చిత్రానికి ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో తెలుగులో ఈమెకు వరుస అవకాశాలు వచ్చేలా కనిపిస్తుంది.


# చిరంజీవి తల్లికి అస్వస్థత.. హైదరాబాద్ చేరుకున్న పవన్ కళ్యాణ్



మన గళం, చిరంజీవి అమ్మ అంజనాదేవి అస్వస్థతకు గురయ్యారని తెలుస్తుంది. ఆమె ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని సమాచారం.. ఈ విషయం తెలిసి షూటింగ్ లో ఉన్న చిరంజీవి హుటాహుటిన ఇంటికి వచ్చారని తెలుస్తుంది. అదేవిధంగా తల్లికి బాలేదని తెలిసి.. కేబినెట్ సమావేశం మధ్యలోనే బయటకొచ్చేసి పవన్ హుటాహుటిన హైదరాబాద్ బయలుదేరారు.. హైదరాబాద్ చేరుకున్న తర్వాత పవన్ కల్యాణ్ నేరుగా చిరంజీవి ఇంటికి వెళ్లి తల్లిని కలవనున్నారు. పవన్ కల్యాణ్ తల్లి అంజనా దేవిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. గతంలో చిరంజీవి అమ్మ అంజనాదేవి అస్వస్థత అంటూ వార్తలు వచ్చాయి.. కేవలం చెకప్ కోసమే వెళ్లారు అని అప్పుడు చిరంజీవి క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం చిరంజీవి అనిల్ రావిపూడి సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తల్లికి అనారోగ్యం అని తెలియగానే సినిమా షూటింగ్ నుంచి చిరంజీవి మధ్యలోనే వెళ్లిపోయారు. పవన్ అటు రాజకీయాలతోపాటు సినిమాలతోనూ బిజీగా ఉన్నారు. ఏపీలో మంగళవారం జరుగుతున్న కేబినెట్ మీటింగ్‌లో పవన్ భాగం కావాల్సి ఉంది. కానీ తల్లికి అస్వస్థత అని తెలియగానే హుటాహుటిన హైదరాబాద్ కు చేరుకున్నారు పవన్. అంజనాదేవికి అస్వస్థత అని తెలిసి అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు.

# ఓటీటీలోకి వచ్చేసిన 'పంచాయత్ సీజన్ 4'

మన గళం, : ఓటీటీ ప్రేక్షకులకు ఈ వీకెండ్ ముందుగానే వచ్చింది. ఒకవైపు థియేటర్‌లలో కుబేరతో పాటు ఆమిర్ ఖాన్ సితారే జమీన్ పర్ సందడి చేస్తుంటే మరోవైపు ప్రేకకులను అలరించడానికి క్రేజీ వెబ్ సిరీస్ ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో సూపర్ హిట్ అయిన పాపులర్ వెబ్ సిరీస్ పంచాయత్ నాలుగో సీజన్ వచ్చేసింది. ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సీజన్ కథ విషయానికి వస్తే.. ఈసారి ఫులేరా గ్రామంలో ఎన్నికల కోలాహలం మొదలైనట్లు తెలుస్తుంది. ప్రధాన్ జీ (రఘుబీర్ యాదవ్), భూషణ్ (దుర్గేష్ కుమార్) మధ్య తీవ్రమైన పోటీ జరగబోతున్నట్లు స్పష్టమవుతోంది. గత సీజన్లలో అలరించిన జితేంద్ర కుమార్ (అభిషేక్), నీనా గుప్తా (మంజు దేవి), ఫైసల్ మాలిక్, చందన్ రాయ్ ఈ సీజన్‌లోనూ తమ పాత్రలను కొనసాగిస్తున్నారు





# తన అందంతో కుర్రాళ్లను ఇట్టే ఆకర్షిస్తుంది.. నిధి అగర్వాల్..

మన గళం, నిధి అగర్వాల్.. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ.. తెలుగు కుర్రాళ్ల క్రష్ లిస్టులో చేరిపోయింది. నాగ చైతన్య జోడిగా తెలుగు పరిచయం అయినా ఈ బ్యూటీ.. ఇప్పుడు ఏకంగా ప్రభాస్ సరసన పాన్ ఇండియా సినిమా చేస్తుంది. ఎప్పుడు సోషల్ మీడియాలో క్రేజి ఫొటోలతో హల్చల్ చేస్తుంది. అలాగే ఈసారి కూడా కొన్ని సిజ్లింగ్ ఫోటోలను అభిమానులతో పంచుకుంది. 17 ఆగస్టు 1993న తెలంగాణ రాజధాని హైదరాబాద్?లో జన్మించింది వయ్యారి భామ నిధి అగర్వాల్. పెరిగింది మాత్రం బెంగుళూరులో. హిందీ మాట్లాడే మార్వాడీ కుటుంబంలో జన్మించినప్పటికీ తెలుగు, తమిళం, కన్నడ భాషలను అర్థం చేసుకోవడంతోపాటు మాట్లాడగలదు ఈ బ్యూటీ. 2014లో మిస్ దివా యూనివర్స్ పోటీల్లో పాల్గొంది అందాల భామ నిధి అగర్వాల్. ఆ తర్వాత హీరోయిన్ గా మారింది. హిందీలో మున్నా మైకెల్ అనే సినిమాతో హీరోయిన్?గా పరిచయం అయ్యింది. ఈ సినిమా తర్వాత టాలీవుడ్ కు మకాం మార్చింది. 2018లో అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి సినిమాతో తెలుగు చలన చిత్ర అరంగేట్రం చేసింది. ఈ సినిమా అంతగా మెప్పించలేకపోయిన తెలుగులో మంచి క్రేజ్ అందుకుంది. తర్వాత వరుస సినిమాలు క్యూ కట్టాయి. 2019లో అక్కినేని అఖిల్?కు జోడిగా మిస్టర్ మజ్ను సినిమా సినిమాలు ఫ్లాప్ అయింది. అదే పూరిజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమా ఈ బ్యూటీకి భారీ హిట్ అందించింది. ఈ సినిమాలో తన అందాలతో ఆకట్టుకుంది. ఈ సినిమాతో మంచి గుర్తింపు వచ్చింది. ఇక ఇప్పుడు తెలుగు పవన్ కళ్యాణ్ సరసన నటించిన హరిహర వీరమల్లు త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే ప్రభాస్?కి జోడిగా ది రాజా సాబ్ సినిమాలో నటిస్తుంది ఈ మూవీ డిసెంబర్ 5న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

# మీనా కుమారి బయోపిక్‌లో నటించేందుకు కియారా అద్వాణీ




మన గళం, బాలీవుడ్‌లో మళ్లీ బయోపిక్‌ల ట్రెండ్ జోరుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మరో బయెపిక్ తెరమీదకి రాబోతుంది. దివంగత నటి, 'ట్రాజెడీ క్వీన్' గా ప్రసిద్ధి చెందిన మీనా కుమారి జీవితం ఆధారంగా ఒక బయోపిక్ రాబోతున్నట్లు తెలుస్తుండగా.. ఈ చిత్రంలో కియారా అద్వాణీ మీనా కుమారి పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అలనాటి 'ట్రాజెడీ క్వీన్' మీనా కుమారి గురించి సినీ ప్రియులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 'బైజుబావ్రా', 'పాకీజా' వంటి క్లాసిక్ చిత్రాలతో భారతీయ సినిమా చరిత్రలో తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు మీనా కుమారి. ఆమె జీవితంలో దాగి ఉన్న భావోద్వేగాలు, బాధలు, కీర్తి, ప్రేమ.. ఇలా అన్నీ వెండితెరపై మరోసారి ప్రతిభావంతంగా ఆవిష్కరించేందుకు బాలీవుడ్ సిద్ధమవుతోంది. ఈ భారీ బయోపిక్‌కు ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా స్వయంగా నిర్మించి, దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన మనీష్, ఇప్పుడు సినిమా దర్శకత్వంలో అరంగేట్రం చేయనుండగా, ఆయన తొలి చిత్రమే 'మీనా కుమారి' బయోపిక్ కావడం విశేషం.తాజా సమాచారం ప్రకారం, ఈ ప్రతిష్టాత్మక బయోపిక్‌లో కియారా అద్వాణీనే కథానాయికగా ఎంపికైనట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మీనా కుమారి పాత్రలో నటించేందుకు పలువురు హీరోయిన్‌లు ఆసక్తి చూపినప్పటికీ, ఆ పాత్రకు అవసరమైన భావోద్వేగం, విలువ, గంభీరత కియారా నుంచే రావచ్చని చిత్ర బృందం బలంగా నమ్ముతోందట. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు తుది దశలో ఉన్నాయని, దీనిపై అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుందని కియారా సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.

# పంత్‌ను తప్పుపట్టిన ఐసీసీ..



మన గళం, లీడ్స్: ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు మూడవ రోజు రిషబ్ పంత్ అంపైర్లతో అనుచితంగా ప్రవర్తించారు. ఈ నేపథ్యంలో ఐసీసీ అతనిపై చర్యలు తీసుకున్నది. అంపైర్ల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిన కారణంగా.. అంతర్జాతీయ క్రికెట్ మండలి అతన్ని మందలించింది. ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లోనూ సెంచరీలతో చెలరేగిన పంత్.. ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో సరైన రీతిలో ప్రవర్తించలేదని ఐసీసీ తెలిపింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు ఐసీసీ పేర్కొన్నది. అంతర్జాతీయ మ్యాచుల్లో అంపైర్ల పట్ల సరైన ప్రవర్తన కలిగి ఉండకపోవడాన్ని లెవల్ 1 అఫెన్స్‌గా చూస్తారు. ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.8 ఉల్లంఘించినట్లు ఐసీసీ చెప్పింది. క్రమశిక్షణా చర్యల కింద పంత్‌కు ఓ డీమెరిట్ పాయింట్ జోడించారు. గడిచిన 24 నెలల్లో అతను తొలిసారి క్రమశిక్షణా కోడ్‌ను ఉల్లంఘించాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 61వ ఓవర్‌లో హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. బంతి కండీషన్‌పై ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో పంత్ చర్చించాడు. బాల్‌ను మార్చేందుకు అంపైర్లు నిరాకరించడంతో రిషబ్ పంత్ ఆగ్రహంతో తన చేతుల్లో ఉన్న బంతిని నేలకు కొట్టేశాడు. తప్పును ఒప్పుకొన్ని పంత్.. ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచీ రచర్డ్‌సన్ విధించిన ఆంక్షలను ఆమోదించాడు.

# మాజీ స్పిన్నర్ దిలీప్ దోషి కన్నుమూత



మన గళం, ముంబై: టీమిండియా మాజీ క్రికెటర్, ఆఫ్ స్పిన్నర్ దిలీప్ దోషి కన్నుమూశారు. ఆయన వయసు 77 ఏళ్లు. లండన్‌లో ఆయన గుండె సంబంధిత వ్యాధితో మరణించారు. కొన్ని దశాబ్ధాల నుంచి ఆయన లండన్‌లోనే నివాసం ఉంటున్నారు. టీమిండియా తరపున 33 టెస్టులు ఆడిన దిలీప్.. 114 వికెట్లు తీసుకున్నాడు. అయిదేసి వికెట్లు అతను ఆరు సార్లు తీసుకున్నాడు. 15 వన్డేల్లో అతను 22 వికెట్లు తీసుకున్నాడు. సౌరాష్ట్ర, బెంగాల్, వార్‌విక్‌షైర్, నాటింగ్‌హామ్‌షైర్‌కు అతను ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడాడు. 1970 దశకంలో ఉన్న మేటి స్పిన్నర్ల దారిలో దిలీప్ దోషి ముందుకు సాగాడు. అతను 32 ఏళ్ల వయసులో టెస్టు అరంగేట్రం చేశాడు. నాటింగ్‌హామ్‌షైర్‌లో లెజండరీ గ్యారీఫీల్డ్ సోబర్స్‌తో కలిసి ఆడేవాడు. 1980 దశకంలో అతను స్వల్ప సమయంలోనే క్రికెట్ నుంచి తప్పుకున్నాడు. ఆ దశలో ఇండియన్ క్రికెట్ నడుస్తున్న తీరును ఆయన ఇష్టపడలేదు. స్పిన్ పంచ్ పేరుతో ఆటోబయోగ్రఫీ బుక్ రాశాడతను. దాంట్లో క్రికెట్ అనుభవాల గురించి చెప్పాడు.

# కేఎల్ రాహుల్ కష్టం చూస్తే మెచ్చుకోకుండా ఉండలేరు!



మన గళం, : టీమిండియా స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఫార్మాట్లకు అతీతంగా రాణిస్తున్నాడు. టీ20, వన్డే, టెస్టులు.. ఇలా ఫార్మాట్ ఏదైనా సరే బరిలోకి దిగితే పరుగుల వర్షం కురిపించాల్సిందే అనేలా అతడి బ్యాటింగ్ సాగుతోంది. ఈ ఏడాది ఆరంభంలో చాంపియన్స్ ట్రోఫీలో అదరగొట్టిన రాహుల్.. ఆ తర్వాత ఐపీఎల్‌లో అదే ఫామ్‌ను కొనసాగించాడు. ఇప్పుడు ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లోనూ దుమ్మురేపుతున్నాడు. లీడ్స్ టెస్ట్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 137 పరుగులతో భారత బ్యాటింగ్‌ను ముందుండి నడిపించాడు. అతడి సెంచరీకి అంతా ఇంప్రెస్ అవుతున్నారు. వాటే బ్యాటింగ్ అంటూ మెచ్చుకుంటున్నారు. సెంచరీ బాదిన రాహుల్.. వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ (118)తో కలసి నాలుగో వికెట్‌కు 195 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు. వీళ్లిద్దరూ రాణించడం వల్లే 364 పరుగులు చేయగలిగింది భారత్. దీంతో రాహుల్‌ను అంతా పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేని లోటు కనపడకుండా చేస్తున్నాడని, అతడి బ్యాటింగ్ అద్భుతమని ప్రశంసిస్తున్నారు. ఈ జోరు ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నారు. ఈ తరుణంలో కేఎల్ ప్రాక్టీస్ వీడియో ఒకటి నెట్టింట హల్‌చల్ చేస్తోంది. మ్యాచ్‌కు వెళ్లే ముందు సన్నాహకాల్లో రాహుల్ పడిన కష్టాన్ని ఇందులో చూడొచ్చు.

# సరికొత్త చరిత్ర లిఖించేదెవరో?



లీడ్స్ టెస్ట్ లో నేడు నిర్ణయాత్మక రోజు. భారత్ గెలుస్తుందా లేదా ఇంగ్లాండ్%ా% అనేది ఐదవ రోజు ఆటలో తేలనుంది. భారత జట్టు ఇచ్చిన 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లాండ్ జట్టు నాల్గవ రోజు ఆట ముగిసే వరకు తమ రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్ కోల్పోకుండా 21 పరుగులు చేసింది. ఇప్పుడు టెస్ట్ మ్యాచ్ చివరి రోజు. ఇంకా 350 పరుగులు చేయాలి, చేతిలో 10 వికెట్లు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితిలో, ఎవరు గెలుస్తారనేదిగా ప్రశ్నగా మారింది? ఇంగ్లాండ్ ఈ లక్ష్యాన్ని సాధిస్తే, స్వదేశంలో రెండవ అతిపెద్ద ఛేజింగ్ అవుతుంది. అలాగే, లీడ్స్ మైదానంలో ఇది రెండవ అతిపెద్ద ఛేజింగ్ అవుతుంది. కానీ, ఇంగ్లాండ్‌కు ఇది అంత సులభం అవుతుందా, లేదా అనేది చూడాల్సి ఉంది.

భారత్-ఇంగ్లాండ్ ట్రాక్ రికార్డ్..

ఇంగ్లాండ్‌కు పరిస్థితులు తేలికగా ఉంటాయా లేదా అనేది దాని సొంత ట్రాక్ రికార్డ్, ప్రస్తుత ప్రదర్శన, అలాగే టీమిండియా గత ప్రదర్శనపై ఆధారపడి ఉంటుంది. టీం ఇండియా గురించి చెప్పాలంటే, టెస్ట్ క్రికెట్‌లో 350 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు డిఫెండ్ చేస్తూ ఒకే ఒక్క మ్యాచ్‌లో ఓడిపోయింది. ఇప్పటివరకు భారత్ 59 టెస్టులు ఆడి 350 కంటే ఎక్కువ పరుగులు డిఫెండ్ చేసుకుంది. ఆ 59 టెస్టుల్లో 42 గెలిచింది, 1 మ్యాచ్‌లో మాత్రమే ఓడిపోయింది. అదే సమయంలో 16 టెస్టులు డ్రా అయ్యాయి. ఇప్పుడు, ఇంగ్లాండ్ వైఖరిని చూస్తే, చేతిలో 10 వికెట్లు, పూర్తి రోజు ఆట మిగిలి ఉంది. ఇంగ్లాండ్ మ్యాచ్‌ను డ్రా చేసుకోవాలనే ఉద్దేశ్యంతో బరిలోకి దిగడం కష్టమే. అలా చేయకపోతే, మ్యాచ్ ఖచ్చితంగా ఒక ముగింపునకు చేరుకుంటుంది. 350 కంటే ఎక్కువ పరుగులను కాపాడుకోవడం ద్వారా భారత్ తన 43వ విజయాన్ని సాధిస్తుందా లేదా ఓటమిని ఎదుర్కొంటుందా అనేది కొద్దిసేపట్లో తేలిసిపోతుంది. లేదా బెన్ స్టోక్స్ నాయకత్వంలో ఇంగ్లాండ్‌కు ఇలాంటి కథే లిఖించనుందో లేదో చూడాలి.

# భారత్-పాక్ క్రికెటర్ల ఆలింగనం..



మన గళం, ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో జరుగుతున్న కౌంటీ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. భారత జట్టు వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్, పాకిస్థాన్ క్రికెటర్ మొహమ్మద్ అబ్బాస్ కలిసి ఒక వికెట్‌ను సాధించి, మైదానంలో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ దృశ్యానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నడుమ, ఈ సంఘటన క్రీడాస్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. నాటింగ్‌హామ్‌షైర్, యార్క్‌షైర్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఈ ఘటన జరిగింది. పాకిస్థాన్ పేసర్ మొహమ్మద్ అబ్బాస్ వేసిన ఒక లెంగ్త్ బంతిని యార్క్‌షైర్ ఓపెనర్ ఆడమ్ లిత్ ఎదుర్కోగా, బంతి బ్యాట్ అంచును తాకింది. వికెట్ల వెనుక ఉన్న ఇషాన్ కిషన్ ఆ క్యాచ్‌ను అందుకున్నాడు. వికెట్ పడిన వెంటనే అబ్బాస్, కిషన్ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ వీడియోను నాటింగ్‌హామ్‌షైర్ తమ అధికారిక ట్విట్టర్ ఖాతాలో "ది పర్ఫెక్ట్ స్టార్ట్!" అంటూ పంచుకుంది. ఇదే మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ బ్యాట్‌తోనూ అదరగొట్టాడు. కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో నాటింగ్‌హామ్‌షైర్ తరఫున తన అరంగేట్ర మ్యాచ్‌లోనే ఇషాన్ కిషన్ అద్భుతమైన అర్ధశతకం సాధించాడు. సోమవారం యార్క్‌షైర్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ స్పిన్నర్ డామ్ బెస్, న్యూజిలాండ్ పేసర్ విల్ ఓరూర్కే వంటి అంతర్జాతీయ స్థాయి బౌలర్లున్నప్పటికీ కిషన్ తనదైన దూకుడు శైలిలో బ్యాటింగ్ చేశాడు. కేవలం 98 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 87 పరుగులు చేశాడు. ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్‌ఫో సమాచారం ప్రకారం, ఇషాన్ కిషన్ రెండు కౌంటీ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌ల కోసం నాటింగ్‌హామ్‌షైర్‌తో స్వల్పకాలిక ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో అతను ట్రెంట్ బ్రిడ్జ్‌లో యార్క్‌షైర్‌తో జరుగుతున్న మ్యాచ్‌తో పాటు, టౌంటన్‌లో సోమర్‌సెట్‌తో జరగబోయే మ్యాచ్‌కు కూడా ఆడనున్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గెలిచిన దక్షిణాఫ్రికా ఆటగాడు కైల్ వెర్రెయిన్ జింబాబ్వేతో రెండు టెస్టుల సిరీస్‌లో ఆడుతున్నందున, అతని స్థానంలో కిషన్ జట్టులోకి వచ్చాడు.

# కౌంటీల్లో దుమ్మురేపిన తెలుగోడు.. గుర్తుండిపోయే నాక్!



మన గళం ,భారత యువ బ్యాటర్ తిలక్ వర్మ కౌంటీల్లో అదరగొడుతున్నాడు. అరంగేట్రంలోనే క్లాసికల్ ఇన్నింగ్స్‌తో అందర్నీ ఆకట్టుకున్నాడు. హ్యాంప్‌షైర్ తరఫున బరిలోకి దిగిన ఈ హైదరాబాదీ బ్యాటర్.. 234 బంతుల్లో 98 పరుగులు బాదాడు. ఇందులో 11 బౌండరీలు, 3 భారీ సిక్సులు ఉన్నాయి. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ ఓ చేయి వేశాడు తిలక్. వికెట్ తీయకపోయినా 2 ఓవర్లలో 6 పరుగులు మాత్రమే ఇచ్చాడు. హ్యాంప్‌షైర్ ఇన్నింగ్స్‌లో తిలక్ బ్యాటింగ్ హైలైట్‌గా నిలిచింది. సాలిడ్ డిఫెన్స్‌తో ఒకవైపు వికెట్ కాపాడుకుంటూనే.. మరోవైపు స్ట్రైక్ రొటేషన్ చేయడం, వీలు చిక్కినప్పుడల్లా ఫోర్లు, సిక్సులు బాదడం అభిమానులను ఆకట్టుకుంది. కౌంటీల్లో రాణించడం అంత ఈజీ కాదు. పేస్‌కు సహకరించే పిచ్‌లపై పరుగులు చేయడంలో తోపు బ్యాటర్లు కూడా తడబడుతుంటారు. అలాంటి చోట తిలక్ ధైర్యంగా బ్యాటింగ్ చేశాడు. హ్యాంప్‌షైర్ 34 పరుగులకు 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న సమయంలో క్రీజులోకి వచ్చిన తిలక్.. నింపాదిగా, టెన్షన్ పడకుండా బ్యాటింగ్ చేశాడు. ప్రత్యర్థి బౌలర్లు నిప్పులు చెరిగే బంతులతో ఇబ్బందులు పెట్టినా.. అతడు మాత్రం కూల్‌గా తన పని తాను చేసుకుంటూ పోయాడు. ఒత్తిడిని తన మీద నుంచి అవతలి జట్టు పైకి నెట్టాడు. ఈ ఇన్నింగ్స్ చూసిన నెటిజన్స్.. సెలెక్టర్లకు తిలక్ పరీక్ష పెడుతున్నాడని అంటున్నారు. అతడు ఇలాగే ఆడుతూ పోతే భారత టెస్ట్ జట్టులోకి తెలుగోడ్ని తీసుకోవడం తప్పితే సెలెక్టర్లకు ఇంకో ఆప్షన్ లేదని కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే తిలక్ టీమిండియాలోకి వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని చెబుతున్నారు.

# రింకూ సింగ్ పెళ్లి వాయిదా..



మన గళం,న్యూఢిల్లీ: భారత క్రికెటర్ రింగూ సింగ్.. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్.. ఇటీవల నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఆ ఇద్దరి పెళ్లి నవంబర్ 19వ తేదీన జరగాల్సి ఉంది. కానీ ఆ పెళ్లి వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఇటీవల లక్నోలో చాలా గ్రాండ్‌గా ఎంగేజ్మెంట్ సెర్మనీ జరిగింది. ఆ వేడుకకు మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్, నటి జయా బచ్చన్, భువనేశ్వర్ హాజరయ్యారు. ఓ హిందీ పత్రిక ప్రకారం.. నవంబర్‌లో క్రికెట్ షెడ్యూల్ బిజీగా ఉన్న కారణంగా.. రింకూ తన పెళ్లిని వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. ఇరువురికి చెందిన కుటుంబాలు ఆ వాయిదాకు అంగీకారం తెలిపినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రింకూ, సరోజ్ పెళ్లి జరిగే అవకాశాలు ఉన్నాయి. తుది తేదీని త్వరలో ప్రకటించనున్నారు. పెళ్లి కోసం వారణాసిలోని తాజ్ హోటల్‌ను తొలుత బుక్ చేసుకున్నారు. కానీ క్రికెట్ కమిట్‌మెంట్ వల్ల ఆ పెళ్లి వాయిదా వేసుకోవాల్సి వస్తోంది. ఆ హోటల్‌ను ఇప్పుడ ఫిబ్రవరి చివరినాటికి బుక్ చేసుకున్నారు. జూన్ 8వ తేదీన ఇద్దరి మధ్య రింగ్ సెర్మనీ జరిగింది.టీ20 స్పెషలిస్టు రింకూ.. ఐపీఎల్‌లో కేకేఆర్‌కు ఆడుతాడు. ప్రియా సరోజ్ .. ఎస్పీ టికెట్‌పై మచిలీషహర్ నుంచి గెలుపొందారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310